మానసిక శారీరక ధృఢత్వానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ-వేలేరు

విద్యార్థుల మానసిక శారీరక ధృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని మాజీ కుడా డైరెక్టర్ బిల్లా యాదగిరి అన్నారు. తన స్వంత ఖర్చులతో రూ.20 వేల విలువచేసే హాకీ స్పోర్ట్స్‌కిట్‌లను జెడ్పిహెచెస్ వేలేరు విద్యా ర్థులకు అందించారు.భవిష్యత్తులో కుడా క్రీడాకారులను ప్రొత్సహించడానికి తన వంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం నాగకుమారి మాట్లాడుతూ బిల్లా యాదగిరి హాకీ స్పోర్ట్స్ కిట్ వితరణ చేయడంపట్ల హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థాన డైరెక్టర్ మఠం శ్రీశైలం, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్యామసుందర్, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, యువజనులు పాల్గొన్నారు.

బాధితునికి మొబైల్ ఫోన్ అప్పగిస్తున్న ఎస్ఐ



నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని గిర్నిబావి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు పులి ప్రభాకర్ నెల రోజుల క్రితం తన మొబైల్ ఫోను గిర్నిబావిలో పోగొట్టుకున్నారు. గురువారం దుగ్గొండి సబ్‌ఇన్స్పెక్టర్ జక్కుల పరమేష్ బాధితుడికి మొబైల్ ఫోను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న, చోరీకిగురైన బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోన్‌ని సిఈఐ ఆర్ ద్వారా కనుగొని రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ దూలం రాకేష్, పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్లు పాల్గొన్నారు.

కేసీఆర్ మదిలో పుట్టిన ఆలోచనే మనఊరు-మన బడి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మస్తిష్కంలో పుట్టిన గొప్ప ఆలోచన మన ఊరు మనబడి కార్యక్రమం అని దీంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ స్థాయిలో అభివద్ధి చెందింది అని పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కొండాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. నీటి వసతి, టాయిలెట్స్, తరగతి గదులు, మధ్యాహ్నం అందిస్తున్న జావా తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలఆవరణలో నిర్మిస్తున్న అదనపు గదుల భవనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి స్థితిగతులు పాఠశాలలో వారికి అందుతున్న వసతులపై ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సకల సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. మన ఊరు మనబడి పథకంకింద 721 కోట్లతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు న్యాయమైన విద్య అందుతుందన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి అని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరిగినంత అభివద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదని వ్యాఖ్యానించారు. కెసిఆర్ చొరవతో ప్రభుత్వ పాఠశాలలో బాల బాలికలకు మంచి విద్య అందించడమే కాకుండా, ఆరోగ్య పరిరక్షణకు రాగి జావా అందిస్తున్నాము అన్నారు. ఆయనతోపాటు సర్పంచ్ కోదారి దయాకర్ రావు, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్యాబోధన అందించాలి

కోర్స్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-శాయంపేట

ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్ర మంలో నేర్చుకున్నటువంటి మెల కువలను తరగతి గదిలో ఉపాధ్యా యులు ఆచరించి విద్యార్థులకు నా ణ్యమైన విద్యాబోధన అందించా లని కోర్సు డైరెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్ర భుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గతవారం రోజులుగా నిర్వహిస్తున్న తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమానికి ట్రైనింగ్ ఇంచార్జ్ అనురాధతో కలిసి ఆయన గురువారం ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. బోధనకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులకు మంచి అనుభవం వస్తుందని, శిక్షణలో నేర్చుకున్నటువంటి మెలకువలను భవిష్యత్తులో తరగతిగదిలో ఆచరించాలన్నారు. విద్యార్థులలో మౌలిక భాష, గణిత సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆంగ్ల మాధ్యమంలో ప్రాథమికస్థాయిలో విద్యార్థులకు విద్యా ప్రమాణాలు అందించడానికి కృషి చేయవలసిన సోపానాలను ఉపాధ్యాయులకు వివరించారు.

తెలుగులో ఆర్పీలుగా సంధ్య, రజిత, గణితంలో లక్ష్మి, సికిందర్ శిక్షణ ఇచ్చారు. ఇంగ్లీష్ రిసోర్స్‌పర్సన్‌గా పూల్ సింగ్, అనిత వ్యవహరించారు. ప్రతి విద్యార్థి తెలుగులో ఆంగ్లంలో చదవడం రాయడంతో పాటు గణితంలో చతుర్విధ ప్రక్రియలకు సంబంధించిన లెక్కలు చేసేలా తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఈ ఏడాది కూడా కొనసాగించేందుకు ఎస్సీఈఆర్టీ నిర్వహించిన ఉపాధ్యాయుల ప్రత్యేక ప్రణాళిక ద్వారా సులభతరంగా విద్యార్థులకు అనుకూల వాతావరణంలో నాణ్యమైన విద్య బోధన అందించేందుకు కషి చేస్తుందన్నారు.

క్రిస్టియన్ మతం స్వీకరించిన దళితులు, ముస్లింలకు ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

క్రిస్టియన్ మతం స్వీకరించిన దళితులు, ముస్లింలకు ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేయాలని వరంగల్ డయసీస్ ఎస్సీ బీసీ కమిషన్ సభ్యులు కొట్టే అశోక్, బైరిపాక ప్రభాకర్ తదితరులు హన్మకొండ కలెక్టరేట్ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొట్టే అశోక్ మాట్లాడుతూ దళిత క్రిస్టియన్లు అనేకఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్‌సి రిజర్వేషన్‌లను వర్తింపజేయాలని ఆయన అన్నారు.

అంబరాన్నంటేలా వేడుకలు నిర్వహించాలి

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షలో కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-మట్టెవాడ (కలెక్టరేట్)

భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వేడుకలు అంబరాన్ని అంటేలా అంగరంగ వైభవంగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు వివిధశాఖల ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాల జిల్లా స్థాయి అధికారులతో సమావేశాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఐడిఓసి నిర్మాణ స్థలంలో జరగనున్న వేడుకలకు సంబందించి పరేడ్, బందోబస్తు, బారికేడింగ్,గౌరవ వందనం తదితర ఏర్పాట్లను పోలీస్ శాఖ చూసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. మైదాన పారిశుధ్య, వేదిక అలంకరణ, తాగు నీటి సౌకర్యం, పారిశుద్ద పనులను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఆహ్వానాలు, వివిధ విభాగాలలో ఉత్తమంగా ఎన్నికైన ఉద్యోగులకు ఇచ్చే పురస్కారాలకు సంబంధించిన బాధ్యత లను అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీ వత్సవ కి అప్పగించారు. ప్రోటోకాల్, ఇన్విటేషన్ కార్డ్స్ అందరికి అందేలా చూడడం, వేదిక పైన సీటింగ్,అలాగే స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రెస్, అవార్డు గ్రహీతలకు, మొదలగు వారికి సీటింగ్, స్వాతంత్ర సమర యోధులకు సన్మానం తదితర పనులను వరంగల్ ఆర్డీవో వాసుచంద్రకు బాధ్యతలను అప్పగించారు. పోలీస్ వారితో సమన్వయము చేసుకుంటూ బారికేడింగ్ ను సరిగ్గా ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు.

దేశభక్తి గీతాల మీద, సాంస్కృతిక ప్రదర్శనలు ఉండాలని డీఈఓ వాసంతి, డిపిఆర్‌ఓ పల్లవిలను లను కలెక్టర్ ఆదేశించారు. వేడుకలకు వచ్చే ముఖ్య అతిథికి జిల్లా ప్రగతి కి సంబంధించిన సందేశాన్ని తయారు చేయాలని, వేదిక వద్ద పబ్లిక్ అడ్రెస్ సిస్టం పెట్టాలని వేడుకలకు వచ్చే వివిఐ పివిఐపి, ఆఫీసర్స్, ప్రెస్ వాళ్లకు రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలనిసివిల్ సప్లై అధికారులు చూసుకోవాలని ముందస్తు జాగ్రత్త లలో భాగంగా 108,102, అంబులెన్స్, ఫస్ట్ ఏఐడీ కిట్ మెడికల్ టీంను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారికి కి కలెక్టర్ తెలిపారు. 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా జిల్లా కి ఉన్న 3 లక్షల మొక్కలను నాటేందుకు గ్రామాల్లో, మండలాలో స్థలాన్ని ఎంపిక చేసిమొక్కలు పెట్టేందుకు గుంతలు తీసి రెడీ గా పెట్టాలని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిసిపి పి.రవీందర్, ఆర్డీవోలు, డిఆర్డిఏ పిడి, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నియంత మోడీ నుండి దేశాన్ని రక్షించుకోవాలి

ఆల్ ట్రేడ్ యూనియన్స్‌వర్కర్స్ సమావేశంలో వక్తల పిలుపు



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్రంలోని బీజేపీ నియంతత్వ పోకడలతో ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నాడని మోడీని సాగనంపి దేశాన్ని రక్షించుకోవాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు ముక్తకంఠంతో ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మహాపడావ్‌ను జయప్రదం చేయాలనే కార్యక్రమంలో భాగంగా గురువారం వరంగల్ జిల్లా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్‌ట్రేడ్ యూనియన్స్ నాయకులు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేటు అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తుందనీ అన్నారు భారతదేశంలో సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలు కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నరేంద్ర మోడీ ఏమాత్రం పట్టించు కోలేదన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ కూరగాయలు ధరలు పెరుగుతున్న వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు,పార్లమెంట్లో మూడు రైతాంగ వ్యతిరేకచట్టాలను నిరంకుశంగా ఆమోదించుకున్న ప్పటికీ కార్మిక, కర్షకఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నదని అయినా 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఇచ్చిన కనీస మద్దతు ధర నేటికీ నెరవేరలేదన్నారు. వ్యవసాయరంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని అన్నారు. విద్య, వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తుంది ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతూ పౌరుల ప్రాథమిక హక్కులను పాతర వేసిన పరిస్థితి ఉందని ఉపాధి, నిరుద్యోగం, అధికధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్యరక్ష లాంటి సమస్యలు భారతదేశంలో విపరీతంగా పెరిగాయన్నారు.

9 ఏళ్ల మోడీ ప్రభుత్వంలో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా క్విట్ ఇండియా ఉద్యమంస్ఫూర్తితో పెద్దఎత్తున ఆందోళన, పోరాటాలను ఉధృతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రసర్కారు ప్రభుత్వరంగ సంస్థలను మౌలిక వసతులను లూటీ చేస్తూ భారతదేశన్ని అప్పుల పాలు చేస్తూ ప్రజానికాన్ని కార్మిక వర్గాన్ని పేదరికంలో నెట్టేస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. ఎంతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను తిరగరాస్తూ కార్మికుల పొట్టను కొట్టే విధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.

అందుకోసమే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈ రెండు రోజులపాటు పెద్దఎత్తున ఈ జిల్లాలో యావత్ కార్మికవర్గం పాల్గొని మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉదతం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకత్వం పిలుపునిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐటిసి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, ఐఎఫ్టియు జిల్లా,రాష్ట్ర నాయకులు ఆరేళ్ల కష్ణ, గంగుల దయాకర్, సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఎం.సాగర్, జిల్లా కోశాధికారి సింగారబాబు, ఎండి.సాజియా, రాధిక, అక్కినపల్లి యాదగిరి, ఏం ఉపేందర్, ప్రభాకర్, గణిపాక ఓదెల్, నాగేల్లి శంకర్, మెగా నందా చారి, ఉప్పుల రవి, రాఘవరెడ్డి, యాకూబ్ పాషా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు ఈనెల 30 వరకు పొడగించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్



నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

గహలక్ష్మి దరఖాస్తు గడువు ఆగస్టు 10న ముగియడంతో అనేక మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోలేదని దరఖాస్తు చేసుకునే గడువు ప్రభుత్వం ఆగస్టు 30 వరకు పొడిగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. సీపీఎం హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తు ముగియడంతో దరఖాస్తు చేసుకోని లబ్దిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. వైన్‌షాప్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి పది రోజులు గడివిచ్చి గహలక్ష్మి పథకానికి మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడం అన్యాయం అన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి కులం ఆదాయం కరెంటు బిల్లు ఇంటి పట్టా రేషన్ కార్డు లాంటివి దరఖాస్తు ఫారంతో జత చేయాలని చెప్పడంతో ధ్రువీకరణ పత్రాలు సమకూర్చుకోవడానికి సమయం సరిపోలేదు, కాబట్టి ఆగస్టు 30 వరకు దరఖాస్తు గడువునుపెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు రోజుల గడువుతో లబ్దిదారుల్లో ఆందోళన మొదలైందని, దీంతో అర్హులు గహలక్ష్మి పథకానికి దూరమయ్యే ప్రమాదం ఉందని, ఇంటి స్థలం దస్తావేజులు, గహిణి పేరున ఉండాలని, కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జత చేయడం తో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. గృహిణీల పేరున గ్రామాల్లో ఇంటి స్థలాలు లేవని, దళితులకు, పేదలకువారసత్వంగా వచ్చిన స్థలాలు మాత్రమే ఉంటాయని, గతంలో ప్రభుత్వాలు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేశాయని, వాటిలోని నిర్మాణాలు చేసుకొని జీవిస్తున్నారని, అటువంటి వారికి ఎటువంటి దస్తావేజులు లేవని అన్నారు. ఇంటిస్థలం దస్తావేజులు చూపించాలన్న నిబంధనలతో అర్హులు నష్టపోతారని, అనర్హులు లబ్ధిపొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పథకం ఉద్దేశం నీరుగారే ప్రమాదం ఉందని, కుటుంబంలో ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఉన్నా వారసులకు గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి మూడు రోజులు మాత్రమే గడువు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో పేదలను అర్హులైన లబ్ధిదారులను సొంత ఇంటి కలకు దూరం చేయడమేనని, ఈ ప్రక్రియ సరైంది కాదని లబ్ధిదారుల ఎంపిక గ్రామపంచాయతీ ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి గహలక్ష్మి పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతిఒక్కరికి గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని ఈ పథకానికి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సడలించాలని లేకపక్షంలో లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చక్రపాణి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వర్గపోరాటానికి సిద్ధాంత ఆయుధం మార్క్సిజం

బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడు మోతె లింగారెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్గపోరాటానికి సిద్ధాంత ఆయుధం మార్క్సిజం అని బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడు మోతె లింగారెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్‌లో కందుల కవిత అధ్యక్షతన జరిగిన సీపీఐ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మార్క్సిజం అజేయమైదని అన్నారు. దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ పేద ప్రజల శ్రమశక్తిని నిరంతరం దోపిడీ చేస్తుందన్నారు. పేదలను ఆస్తిరహితవరులుగా చేసేపెట్టుబడిదారీ వ్యవస్థపై ఆధారపడి జీవనాన్ని కొనసాగించే దోపిడి వ్యవస్థను నిర్మూలించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని ఆధారంచేసుకుని వర్గపోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు గోరి కట్టి శ్రామిక వర్గ శ్రేయో రాజ్యాన్ని నిర్మిస్తుందన్నారు. సీపీఐ జాతీయ నాయకుడు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ కష్టజీవులైన కార్మికవర్గాన్ని వర్గచైతన్యంతో వర్గ పోరాటంలో మమేకం చేసి పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి సోషలిస్టు వ్యవస్థను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో మహిళ లోకం రెండు వ్యవస్థల దోపిడి నుండి విముక్తి కావలసి ఉందన్నారు. వర్గాధిపత్యాన్ని, పితస్వామ్యాన్ని నిర్మూలించి స్త్రీ, పురుషుల మధ్య సమానత్వాన్ని సాధించే సిద్ధాంతమే మార్క్సిజమన్నారు. మహిళా సాధికారత సాధించినప్పుడే సమాజాభివద్ధి సాధ్యమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను బారాలు మోపుతూ వ్యవసాయ కార్మికులను, రైతాంగాన్ని తీవ్రంగా దోపిడీ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కావాలని గ్రామీణ ఉపాధి కార్మికులకు సంవత్సరములో రూ.200 నుంచి రూ.600ల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత బంధు బీసీ బందు కంటే పేద బంధు తీసుకొచ్చి ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల పోరాటఫలితంగా భూస్వామ్య వ్యవస్థ అంతమై పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతుందని ఒక్క శాతం ఉన్న పెట్టుబడిదారీ వర్గాన్ని 99 శాతం ఉన్న కష్టజీవులైన శ్రామిక వర్గం బుద్ధి జీవులు ఒక్కటై పెట్టుబడి దారి దోపిడి కోటలను కూల్చడం ఖాయమన్నారు. అందుకు గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామన్నారు. ఈనెల 12న హసనపర్తిలో జరిగే సీపీఐ మహాసభలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సూరం రమేష్, ముచ్చర్ల కోటి, పెగడపల్లి మదన్, వంగపాడు జిన్నారపు రాజు, అనంతసాగర్ జక్కుల సాంబరాజు, దామెరుప్పుల రాము, మడిపల్లె కందుల కవిత, మంచాల గీత, కందుల లావణ్య, గడ్డం శాంత, గడ్డం కుమారస్వామి, నరసమ్మ, గంగా, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి పత్రాలు లేని వాహనదారులపై చర్యలు తప్పవు

వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

అనుమతి పత్రాలు లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ హెచ్చరించారు. హసన్‌పర్తి పోలీసుస్టేషన్ పరిధి ఎల్లాపూర్ శివారు బావుపేట క్రాసురోడ్డు వద్ద హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపిఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనికీలో నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ స్వయంగా పాల్గొని వాహనాల తనిఖీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులనుద్దేశించి మాట్లాడుతూ వాహనాలను నడిపే వాహనచోదకులు తమ వెంట సంబంధిత వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, భీమా పత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు. అనుమతి పత్రాలు, భీమాలేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి వాహన పత్రాలులేని వాహనాలను విచారణ నిమిత్తం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో క్రైం డీసీపీ మురళీధర్, కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు హసన్‌పర్తి, కమలాపూర్ ఇన్‌స్పెక్టర్‌లు తుమ్మ గోపీ, సంజీవ్, హసన్‌పర్తి, కమలాపూర్ ఎస్సైలు అశోక్, రాజు, వంగర, కాజీపేట డివిజన్ పరిధి ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ

ప్రభుత్వం పాఠశాలలో ఎన్‌సిసి యూనిట్ ప్రారంభం



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎన్సిసి శిక్షణ ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు బంగారు భవిష్యత్తు ఉంటుందని వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ అన్నారు. గురువారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్ సిసి అధికారి ఫస్ట్ ఆఫీసర్ నిమ్మ మనుజేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఎన్ సి సి ఎయిర్ వింగ్ యూనిట్ ను ప్రధానోపాధ్యాయులు అడప సురేందర్ వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అంగోతు అరుణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ పొద్దున విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు శారీర ధృఢత్వం మానసిక ధృఢత్వంతో పాటు ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని వారు తెలిపారు. వర్ధన్నపేట పట్టణంతోపాటు మండలంలోని ఇతర గ్రామాలకు చెందిన పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడప సురేందర్ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ ద్వారా విద్యార్థి జీవితములో క్రమశిక్షణ అలవడుతుందని ఇంకా తమ పాఠశాలలో విద్యార్థులను బహుముఖ ప్రజ్ఞవంతులుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలియజేశారు. అనంతరం పాఠశాల అసోసియేట్ ఎన్‌సిసి అధికారి ఫస్ట్ ఆఫీసర్ నిమ్మ మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా సికింద్రాబాద్ మినహా తెలంగాణలోనే మొత్తం మూడు గవర్నమెంట్ స్కూల్‌లలో ఎయిర్‌వింగ్‌ఉండగా అందులో ఒకటిమన వర్ధన్నపేట పాఠశాలలోకి రావడం అదృష్టం అన్నారు. అనంతరం నిర్వహించిన ఎన్‌సిసి పవర్ పాయింట్ ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమములో ఎన్ సిసి అధికారులు ఫస్ట్ ఆఫీసర్ కే.సందీప్ కుమార్, థర్డ్ ఆఫీసర్ నాగరాజు, జూనియర్ వారెంట్ ఆఫీసర్ శర్మ, సార్జంట్ నవీన్, సార్జంట్ వీరేష్ మరియు ఉపాధ్యాయులు నర్సింహా మూర్తి, రాంచెందర్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అమానవీయం

సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి

దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు అమానవీయమైన చర్య అని సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు అన్నారు. మండల కేంద్రంలో అఖిల భారత ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో దారా ప్రమీల అధ్యక్షతన మహిళా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో 2014 నుంచి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దేశవ్యాప్తంగా దాడులు మొదలయ్యాయన్నారు. బీజేపీ దాని అనుంగు మిత్రులు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా మహిళలపై దాడులు పెరిగి మహిళలకు రక్షణ లేదని నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డులు చెబుతున్నాయన్నారు. ప్రధానంగా మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరి మహిళను నగ్నంగా ఊరేగించడంపై 72రోజుల తర్వాత ప్రధాని మాట్లాడారని అది ప్రతిపక్షాలు, మహిళా సంఘాల నుండి అంతర్జాతీయంగా వచ్చిన విమర్శలను తట్టుకోలేక ఈ విషయంపై మాట్లాడరని విమర్శించారు. బీజేపీ నాయకులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల మీదనే లైంగికపరమైన పలు కేసులున్నాయని వీరంతా మన దేశ పార్లమెంటు కొలువులు వెలగబె డుతున్నారని ఇది దేశానికి సిగ్గుచేటని ఆరోపించారు. దేశంలో మహిళలపై మహిళ అభివృద్ధిపై సాధికారతపై చిన్న చూపు కొనసాగుతుందని వారికి కేటాయించిన నిధులు ఏమాత్రం కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రోజు రోజుకు నిత్యవసరాల ధరలు గ్యాస్, పెట్రోల్ ధరలు విపరీతంగాపెరుగు తున్నాయని వీటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల కార్యదర్శి గోల్కొండ కుమార్ పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.

మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

మాదకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ కార్యచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ , గంజాయి, గుడుంబా వంటి మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన అంశం పై కలెక్టర్ గురువారం సంబంధిత అధికారులతో తన ఛాంబర్ లో రివ్యూ నిర్వహించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎవరిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, జిల్లాలో గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని కలెక్టర్ సూచించారు.మాదక ద్రవ్యాలైన గంజాయి వాడేవారు ప్రతి గ్రామంలో ఉన్నారని, వారి ద్వారా సరఫరా చేసే వారిని గుర్తించి కఠినంగా వ్యవహరించాలని, ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖలు



ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలనలో విద్యాశాఖ కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాల పై అవగాహన కల్పించాలని, మాదక ద్రవ్యాలు వాడే విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన కౌన్సెలింగ్ అందజేయాలనే కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో వ్యత్యాసంగా ప్రవర్తించే విద్యార్థులను గుర్తించి, దానికి గల కారణాలను విచారించాలని, మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిస్తే సంబంధిత తల్లిదండ్రులకు వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రజా ప్రతినిధులు సంపూర్ణ సహకారం తీసుకోవాలనే కలెక్టర్ తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మాణంపై ప్రతీ వారం సమీక్ష సమావేశం నిర్వహించాలని, సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ కరుణాకర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమికంగా ఉన్న డ్రగ్స్, గంజాయి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమస్య తీవ్రతరం అవుతుందని అన్నారు. గంజాయి హాట్ స్పాట్ లను గుర్తించాలని, గంజాయి వాడుతున్నవారి, సరఫరా చేస్తున్న వారి సమాచారాన్ని ప్రజలు సైతం సమీప పోలీసులకు లేదా ఎక్సైజ్ అధికారులకు అందజేయాలని ఎస్పీ కోరారు. జిల్లాలో ఎక్సైజ్ మరియు పోలీసు శాఖ సమన్వయంతో సర్వైలెన్స్ బందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి బి. లావణ్య , ఎక్సైజ్ సుపరింటెంట్ శ్రీనివాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజు దేవుడే, డి.ఈ.ఓ, రామ్ కుమార్ , సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్ ని కలసి గండ్ర దంపతులు

నవతెలంగాణ-భూపాలపల్లి

హైదరాబాద్ లోని మెట్రో భవన్ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి , తోపాటు టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, టిఆర్ఎస్ యువజన నాయకుడు గండ్ర గౌతమ్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టపణ మహోత్సవ వేడుక సెప్టెంబర్ 8న ఉంటుందని కావున కుటుంబ సమేతంగా రావాలని మంత్రి ని కోరారు.అనంతరంపలు అంశాలపై చర్చించారు. అకాల వర్షాలతో నియోజకవర్గ పరిధిలో దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులలు, విద్యుత్తు పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించాలని కోరారు. వరద ప్రభావానికి పూర్తి దెబ్బతిన్న మోరాంచపల్లి గ్రామానికి అండగ నిలవాలని కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటీ కి ఇటీవలే ప్రకటించిన నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. .భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు ఔటర్ పనుల్ని వేగవంతం చేశామని, భూ సేకరణ పనులు జరుగుతున్న విషయాన్ని కేటీఆర్ దష్టికి తీసుకు వెళ్లారు.రైతుల రుణమాఫీ అమలు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారని,ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో వీలనం చేయడం శుభ శుభ సూచికమని తెలిపారు.

వరద ముంపు బాధితులకు అండగా జీఎస్సార్

నవతెలంగాణ-రేగొండ.



మండలంలోని నారాయణ పురం వరద ముంపు బాధితుల కు అండగా ఉంటానని భూపాల పల్లి కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం నారాయణపురం గ్రామంలోని ఇటీవల కురిసిన వర్షాలకు వరద ముప్పుకు గురైన ఇళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలోని వరద ముంపు గురైనమహిళలకు చీరలు పంపిణీ చేశారు. గ్రామంలో వరద ముంపుతో నీట మునిగిన ఇళ్ళ ను పరిశిలించారు. అనంతరం వరద ముంపుతో సర్వం కోల్పోయిన బాధిత మహిళలకు జీఎస్సార్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. నంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో వరదలతో నష్టపోయిన ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. వరదలతో సర్వం కోల్పోయిన గ్రామ ప్రజలకు సింగరేణి, జెన్కో సేవ్ నిధులు, విపత్తు నిధులతో అభివద్ధి చేయాలని ప్రభుత్వానికి జీఎస్సార్ సూచన చేశారు. గ్రామస్తులకు తక్షణ సాయం కింద వెంటనే ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు, మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇవ్వాలని జీఎస్సార్ డిమాండ్ చేశారు. వరదలతో దెబ్బతిన్న పంట పొలాల రైతులకు ఒక్కో ఎకరానికి రూ.2 లక్షల సాయం ప్రకటించి, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జీఎస్సార్ వెంట నారాయణపురం గ్రామ సర్పంచ్ గైకోటి సునీత రవి, ముఖ్య నాయకులు ముప్పు శ్రీనివాస్, కొత్తకొండ సమ్మయ్య, బొల్లారపు భద్రయ్య, పల్లేవేన తిరుపతి రావు, కొడారి పాణి, మొటం రవి, ముప్పు రవి తదితరులు ఉన్నారు.

2వ రోజు కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మొరంచపల్లె గ్రామ వరద బాధితులకు వెంటనే ప్రభుత్వం ప్రతి కుటుంబానికి తక్షణ సహాయం ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని బుధవారం రెండవ రిలే నిరహార దీక్షలు చేపట్టారు . ఈ దీక్షలకు సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్,.సేవాలాల్ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు ధరావత్ శారద, , భానోత్ మధుకర్ నాయక్, గూగుల్ వాల్ నాయక్ దీక్షలను ప్రారంభించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచారకులు మాట్లాడుతూ గత నెల 27 న తెల్లవారు జామున వరద ముంపు కు గురయిన మొరంచపల్లి గ్రామ ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లడం వల్ల ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆ గ్రామాన్ని సందర్శించి చెల్లించిపోయి ఆ కుటుంబాలను వారి శిథిలమైన గహాలను చూసి మీడియా ముఖంగా ప్రభుత్వానికి కొన్ని డిమాండ్లు చేయడం జరిగినదన్నారు. మోరాంచపల్లి గ్రామ ప్రతి కుటుంబానికి తక్షణ సహాయంగా లక్ష రూపాయలు ఇవ్వాలని, పూర్తిగా ప్రభుత్వమే సర్వే చేయించి నష్టపోయినటువంటి కుటుంబాలకు సంబంధించిన రిపోర్టు సేకరించి వారికి సంపూర్ణంగా నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ స్పందించి వరద బాధితుల న్యాయం చేయాలని లేనట్లయితే, ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తూ ఆమరణ దీక్షకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచారకులు కొత్తూరి రవీందర్..మంద రమేష్ కండె రవి, దొమ్మటి రవీందర్, పుల్ల అశోక్, చిట్యాల శ్రీనివాస్, జన్నె లక్ష్మణ్, చెన్నూరి నరసింహ, బొజ్జ పెల్లి మహర్షి,ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సుమన్ మరియు వరంగల్ జిల్లా నుండి కట్కూరి సునీల్ , తామర శ్రవణ్, రాజేష్ మహారాజ్ ,రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ బంధు ఉన్నట్లా.? లేనట్లా.?

మండల ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు

నవతెలంగాణం-మల్హర్ రావు

ప్రభుత్వం ముస్లిం,మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన మైనార్టీ బంధు పథకం ఉన్నట్లా.? లేనట్లా.? అని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు ఆరోపించారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు 2022-23 ఆర్థిక సంవత్సరంలో లబ్ధిదారుల నుంచి తీసుకున్న దరఖాస్తులకు నేటికి మోక్షం లేదన్నారు.మైనార్టీ పథకం కింద రూ.లక్ష మజూరు చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని ఆరోపించారు.2023-24 ఆర్థిక సంవత్సరంలో లబ్ధిదారులు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు వెళ్లగా అక్కడ వెబ్ సైట్ ఓపెన్ కావడం లేదని నిర్వాహకులు చెప్పడం జరుగుతుందని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో మండలం నుంచి 8 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా మండలానికి ఒక యూనిట్ మాత్రమే మంజురైనట్లుగా అది నేటికి ఆచరణకు నోచుకోలేదన్నారు.

152 మంది ముస్లీం మైనార్టీలకు

రు.1లక్ష మంజూరుకు ప్రతిపాదనలు : ఎంపీపీ

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మైనార్టీ బంధు పథకం ద్వారా మహాదేవపూర్ మండలం లోని 152 మంది ముస్లిం నిరుద్యోగ యువతకు రు.లక్ష మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీపీ బి.రాణీబాయి రామారావుగురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొత్తం లో మహాదేవపూర్ లోనే అత్యధికంగా ముస్లిం లు ఉన్నారని, జిల్లాలో ఎక్కువ మొత్తం మైనార్టీ బంధు మహాదేవపూర్ కే కేటాయించాలని జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్ కు, కలెక్టర్ భవేష్ మిశ్ర కు విజ్ఞప్తి చేశామని ఎంపీపీ రాణీబాయి రామారావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన మహాదేవపూర్ లో 118 మందికి, కాళేశ్వరం లో 14 మందికి, అన్నారం లో 6 గురికి, రాపల్లికోట లో 5 గురికి, అంబట్ పల్లి లో ఇద్దరికీ, సూరారం లో ఇద్దరికీ, యాన్కపల్లి లో ఇద్దరికీ మైనార్టీ బంధు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీపీ బి.రాణీబాయి రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రాచీన చరిత్రకు, సంస్కృతికి నిలువుటద్దం ఆదివాసుల జీవనశైలి

నవతెలంగాణ -మహాముత్తారం

ప్రచిన చరిత్రకు సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతమని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం గిరిజన ఆదివాసీ సంరక్షణ హస్తం కార్యక్రమనికి విచ్చేసిన శ్రీధర్ బాబు కి స్వాగతం పలికిన మాదారం గ్రామ ఆదివాసి గిరిజనలు. మహ ముత్తారం మండలంలోని మాదారం గ్రామములో ప్రపంచ ఆదివాసుల దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన గిరిజన ఆదివాసీ సంరక్షణ హస్తం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీధర్ బాబు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రాచీన చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయాలకు, నిలువుటద్దంగా నిలిచే జీవన శైలి ఆదివాసుల సొంతమని వారన్నారు.ఆనాడు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో పోడు భూముల చట్టం తీసుకువచ్చి వేలాది మంది ఆదివాసి బిడ్డలకు భూమి హక్కు పత్రాలు అందజేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే గిరిజన ఆదివాసులకు హక్కు పత్రాలు కల్పించడం జరుగుతుందని



అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు లు జారీ చేస్తామన్నారు.ప్రకతి మాత బిడ్డలైన గిరిపుత్రులకు ప్రపంచం ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం మాదారం గ్రామంలో పల్లె నిద్ర చేశారు.

విద్యార్థుల సమస్యలపై ఐటిడిఏ ముట్టడిని విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

భారత విద్యార్థి ఫెడరేషన్ మహాదేవపూర్ మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు హాజరై మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు దాటుతున్నప్పటికీ ప్రభుత్వ విద్యా రంగంలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే పద్ధతిలో విద్యారంగం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు రాక విద్యార్థి విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి పడుతున్నారని అలాగే 33 రూపాయల తోటి మూడు పూటల భోజనం తినమంటుంది రాష్ట్ర ప్రభుత్వం అది ఎలా సాధ్యపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు పెరిగిన ధరలకు అనుగుణంగా మీరు చార్జీలు పెడతామన్న రాష్ట్ర ప్రభుత్వం పెంచినట్లే ప్రకటనలు చేసి ఇప్పటివరకు అమలు చేయపోకుండా గత సంవత్సరం ఫిబ్రవరి నెల నుండి నేటి వరకు రానటువంటి పెండింగ్ విలువలు కూడా విడుదల చేసే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా ఇంటర్ చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయకుండా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు 12 రూపాయల ఒక పూట భోజనం తినాలి అంటున్న కనీసం తీరు కూడా రాని ఈ చార్జీలతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఎట్లా నాణ్యమైనటువంటి భోజనం అందుతాన్ని వారు వాపోయారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం సామాజిక తరగతులు వారిగా గురుకుల పాఠశాలలో ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ అమలు చేయకుండా చేతులెత్తేసింది అన్నారు నూతనంగా గురుకులాలు పక్క భవనాలు నిర్మించకుండా అద్దె భవనాలు ఇరుకు గల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులతోటి విద్య అభ్యసించవలసినా పరిస్థితి నెలకొందని అన్నారు కింద కూర్చొని విద్య బోధన ఎలా సాధ్యమవుతుందని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై సమస్యలు వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11న తేదీన ఐటీడీఏ ముట్టడిని విద్యార్థులు అంతా కలిసి జయప్రదం చేయాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు గోమాస నరేష్ దుర్గం కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదవారిని మభ్యపెడుతున్న గృహలక్ష్మి పథకం, ఓట్ల కోసమేనా?

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులునేరెళ్ల ఓదెలు



నవతెలంగాణ-చిట్యాల

అధికారం కోసం ఓటర్లను వాడుకునేందుకే పేదవారిని మభ్య పెడుతున్న గృహ లక్ష్మి పథకం అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు అన్నారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నేరెళ్ల ఓదెలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు లబ్ధి చేకూర్చేందుకు ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని దరఖాస్తు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుంటున్నారు నియోజకవర్గానికి ఎన్ని మంజూరయ్యాయి అసలు ఎవరు దరఖాస్తు చేసుకోవాలి అనే విషయాన్ని వెల్లడించకుండా ఇల్లు ఉన్నవాడు లేనివాడు ధన పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవడం పట్ల గహలక్ష్మి పథకం కేవలం ఓట్ల కోసమే దీని ప్రభుత్వం తీసుకున్నట్లు ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం హుటాహుటిన పదో తారీకు వరకు అప్లై చేసుకోవాలని తెలపడంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు అధికారులు సరిగ్గా అవగాహన కల్పించకపోవడం పట్ల ఉన్నవాడు లేనివాడు ప్రతి ఒక్కడు దరఖాస్తు చేసుకోవడంతో దరఖాస్తుల వెల్లువ రెవిన్యూ కార్యాలయాల్లో కట్టలు కట్టలుగా వస్తుండడం పట్ల గృహలక్ష్మీ పథకం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఎవరు దరఖాస్తు చేసుకోవాలో తెలుపకుండా ఉండడంవల్ల ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారుజ దీంతో నిజమైన ఇల్లు లేని నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం మరికొంత గడువు పెంచి ఎవరు అర్హులు ఎవరు అనార్హులనే దానిని ఆధారంగా తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

గృహలక్ష్మీ పథకానికి ఆంక్షలు విధించొద్దు

తహశీల్దార్ వినతి పత్రాన్ని అందజేసిన బిఎస్పీ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇంటి స్థలం ఉండి ఇల్లు నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న గహలక్ష్మి పథకాన్ని ఆంక్షలు విధించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయెద్దని మండల బిఎస్పీ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజ్ కుమార్,నక్క మహేష్ గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు గహలక్ష్మి పథకానికి కావలసిన పట్టా భూములు,నూతన రేషన్



కార్డులు ప్రభుత్వం జారీ చేయకపోవడం, ఆదాయం,నివాసం పత్రాలు అందుబాటులో లేకపోవడంతో గిరిజనులకు, ఎస్సి, బీసీలకు గహలక్ష్మి అప్లికేషన్ చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలిపారు.ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించకుండా ఆధార్ కార్డునే అన్నింటికి అర్హతగా భావించి అందరిని అర్హులుగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గృహలక్ష్మికి 4200 పైన దరఖాస్తులు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం సొంత జాగా ఉండిఇల్లు కట్టుకోవడానికి 3 లక్షల రూపాయలు గృహలక్ష్మి పేరు మీద మంజూరు చేయడం జరుగుతుందని చెప్పడంతో ఈ నెల ఏడో తేదీ నుండి పదవ తేదీ వరకుమండలంలోని 18 గ్రామ పంచాయతీల ద్వారాగురువారం సాయంత్రం వరకు4200 పైనదరఖాస్తులు వచ్చినట్టుడిప్యూటీ తాసిల్దార్ కష్ణ తెలిపారు. కలెక్టర్ ఆదేశాలమేరకు ఆయా గ్రామాలకు చెందినదరఖాస్తులు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి విచారణ చేసిజిల్లా కలెక్టర్ నివేదిక పంపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

గృహ లక్ష్మీ పథకం గడువు పడిగించాలి

నవ తెలంగాణ - కాటారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మీ పథకానికి ఇంత తక్కువ సమయం ఇవ్వడం వైన్స్ షాప్ టెండర్లకు 15రోజుల గడువు ఇవ్వడం విడ్డురంగా ఉందఅని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గహ లక్ష్మీ గడువును ఇంకా నెలరోజుల వరకు పొడిగించాలని విక్రమ్ అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారూ మీసేవ సెంటర్లలో కులం ధ్రువీకరణ పత్రాలు సమయానికి అందక ప్రజలు సమస్యలను ఎదురుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గడువు పడిగించాలని కడారి విక్రమ్ డిమాండ్ చేశారు.

ఉన్నత విద్యతో అవినీతి రహిత సమాజానికి మార్గం

చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్

నవతెలంగాణ-మల్హర్ రావు.

సమాజంలో ఉన్నట్టు వంటి అవినీతనే చీడను తొలగించి, అవినీతి రహిత సమాజంగా తీర్చిదిద్దాలంటే ఉన్నత విద్య ద్వారానే సాధ్యమవుతుందని భూపాలపల్లి, సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఎన్ని సంక్షేమాలు పథకాలు ప్రవేశపెట్టిన,,, అవినీతి రహిత సమాజ స్థాపన అసాధ్యం అవుతున్నదన్నారు.నేటి సమాజంలో ఉన్నత విద్య సామాన్యులకే అంధకారంగా అందని ద్రాక్షలాగానే మారిపోయింద న్నారు. అంగ, అర్థ బలం ఉంటే చాలు,, కనీసం అర్థంలేకపోయినా ఎక్కువ శాతం వ్యక్తులు నేటి ప్రజాస్వామ్యంలో రాజకీయ పదవులు పొంది అందలం ఎక్కుతుండటం అత్యంత దురదష్టకరమన్నారు. సంపాదన దేయంగా,అధికారం చలాయిస్తూ కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకుంటున్నారని, ప్రజలకు సేవ చేసే స్ఫూర్తిదాయకమైన పాలనను అందించడంలో ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం కషి చేయడంలో నాయకులు ఘోరంగా వైఫల్యం చెందుతూనే ఉన్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రజలు నాయకులు ఇచ్చే డబ్బులకు,, మద్యానికి తలగకుండా అత్యంత వివేకంగా,,, ఓటు, అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకొని ఉన్నత చదువులను చదువుకున్న సామాన్యులకు రాజకీయ అధికారం కట్టబెట్టుతూనే అవినీతి రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన వారికి రాజకీయ అధికారం ఇస్తేనే ప్రజలు తాము కావలసిన కనీస సౌకర్యాలు పొంది, ఇలాంటి ఉడతడుకులు లేకుండా జీవనం కొనసాగించగలుగుతారన్నారు. ఉన్నత చదువులు చదివి సామాన్యులు సామాన్య ప్రజలు దయనీయ పరిస్థితిని తెలుసుకొని సరియైన న్యాయం ప్రజలకు చేయగలుగుతారని చెప్పారు.ఇప్పటికైనా ప్రజలు తమ ఆలోచన విధానాన్ని మార్చుకొని అత్యంత చైతన్యవంతులైన ఉన్నత చదువులు చదివి వారికి అధికారం కట్టబెడితేనే మనము అనుకున్న రామరాజ్య స్థాపన అత్యంత నీతి వంతులైన న్యాయబద్ధ పాలన అవినీతి సమాజ స్థాపనకు సాధ్యమవుతుందన్నారు..



బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ,-మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ, కి చెందిన నాయకులు బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. బి ఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఇన్చార్జ్ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పార్టీలో ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగమల్ల వెంకటస్వామి, బిజెపి పార్టీ మహా ముత్తారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ సురేందర్, కలకొండ శ్రావణ్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్,గండి కామారం ఆరవ అవార్డు సభ్యులు. గౌడ సంఘం మండల అధ్యక్షులు. బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుమార్ వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు మార్క రాము గౌడ్, మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి , బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు జాటోత్ జయపాల్ నాయక్ , నేరెళ్ల తిరుపతి.బానోతు జగన్ నాయక్, బోడ బాలాజీ, పంగా సంపత్ హట్కర్ రవి నాయక్. తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 వేడుకపై జీఎం సమీక్ష

నవతెలంగాణ-కోల్ బెల్ట్



ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ కార్యక్రమం పై సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధికారులతో గురువారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటేలా ఘనంగా నిర్వహించాలని, వేడుకలకు హాజరయ్యే సింగరేణియులకు వారి కుటుంబీకులకు , సాంస్కతిక కార్యక్రమాలలో పాల్గొనే వివిధ పాఠశాలల నుండి హాజరయ్యే విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎజి ఎం ఎస్. జోతి, కేటికే ఓ సీ టు ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రాంరెడ్డి, ఏరియా వర్క్ షాప్ ఎస్ ఈ కష్టయ్య, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఫైనాన్స్ మేనేజర్ సి.జె .సురేఖ, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, డివై పిఎంలు క్రాంతి కుమార్, రాజు, శ్యాంప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు మునిగి ఆస్తి నష్టం జరిగి నష్టపోయిన దాదాపు 80 కుటుంబాలకు నిత్యావసర సరుకులైన బియ్యం, నూనె, పప్పులు, ఉప్పు, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ, కారం, పసుపు తదితరవి గురువారం కాటారం పిఏసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు ధైర్యం చెప్పి, తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇక్కడి సమస్యలను ఇప్పటికే జిల్లా కలెక్టర్,వివిధ శాఖల మంత్రుల దష్టికి తీసుకెళ్లినట్లుగా చెప్పారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.అనంతరం గ్రామంలో ఇటీవలే మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్, ఎక్లాస్ పూర్ సర్పంచ్ చెన్నావేన సదానందం, ధన్వాడ ఉప సర్పంచ్ రమేష్, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, మండల యాదవ సంఘం అధ్యక్షులు బొంతల రాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మేనం బాపు, రాగం ఐలయ్య, సతీష్,మల్లేష్, ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణే లక్ష్యంగా పని చేయాలి

వరంగల్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ సిపి వినోద్ కుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు



అడవుల సంరక్షణయే లక్ష్యంగా పారెస్టు సిబ్బంది పని చేయాలని ఉమ్మడి వరంగల్ పారెస్ట్ కన్జర్వేటర్ చిఫ్ వినోద్ కుమార్ పారెస్ట్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని తాడిచెర్ల సెక్షన్ పరిధిలోని షాత్రాజ్ పల్లిలో చేపట్టిన 30 హెక్టార్ల ప్లాంటేషన్ పనులు, రుద్రారం గ్రామంలో నూతనంగా చేపడుతున్న 10 హెక్టార్ల ప్లాంటేషన్ పనులను చిఫ్ పరిశీలించారు.నాటిన మొక్కలను సంరక్షించి, అడవుల శాతాన్ని పెంచాలని సిబ్బందికి సూచించి,పలు సూచనలు చేశారు.అనంతరం కొయ్యూర్ రేంజ్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన సెక్షన్ అధికారుల కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా డిఎఫ్ఓ భూక్య లావణ్య, ఎఫ్డిఓ కష్ణ ప్రసాద్,కొయ్యూర్ రేంజర్ కిరణ్ కుమార్, డిప్యూటీ రేంజర్ కొమురయ్య, సెక్షన్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి,ఇంతియాజ్,బిట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఏజెన్సీని రద్దు చేసిన చరిత్ర శ్రీధర్ బాబుదే !

పల్లె నిద్రతో గిరిజనులకు అవమానం

నవతెలంగాణ-మహాముత్తారం

ప్రపంచం ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని మహా ముత్తారం మండలం మాదారం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పల్లె నిద్ర చేయడం గిరిజన జాతికి అవమానమని మహాముత్తారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, యువజన భాగం విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. గురువారం మహా ముత్తారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు...నాడు ఈ ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించబడే గిరిజన, ఆదివాసి గ్రామాల్లో తమ స్వార్థం కోసం ఏజెన్సీని రద్దు చేయించిన చరిత్ర దుద్దిల్ల శ్రీధర్ బాబు కుటుంబానికి ఉందని వారు పేర్కొన్నారు. 2009లో మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివాసి ఉద్యమ నేత కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరణను అడ్డుకొని గిరిజన జాతికి ద్రోహం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో మహా ముత్తారం మండలం యామన్ పల్లిలో కొమరం భీమ్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకొని విగ్రహాన్ని పోలీస్ స్టేషన్లో పెట్టించిన చరిత్ర ఉందని వారు దుయ్యబట్టారు. ఈయన హయాంలో అన్ని పదవులు అనుభవించిన శ్రీధర్ బాబు ఏనాడు గిరిజనుల అభివద్ధి కోరలేదని ఒక్క రింగు రోడ్డు విషయాన్ని దష్టిలో పెట్టుకుంటే వీరి ఆలోచన అర్థమవుతుందని వారు పేర్కొన్నారు. రాబోయే ఎలక్షన్ల దష్టి పెట్టుకొని ఓటమి భయం పట్టుకుందని అందుకే గిరిజన గ్రామాల్లో గిరిజనులను మచ్చిక చేసుకోవడానికి తిరుగుతున్నాడని శ్రీధర్ బాబు వక్రబుద్ధిని గిరిజనులకు వివరించడానికి సిద్ధంగా ఉన్నామని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు ఈ సమావేశంలో బోడా బాలాజీ,భానోత్ జగన్ నాయక్, హట్కర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

నవతెలంగాణ-మహాదేవపూర్



తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకం మని సిడిపిఓ రాధిక అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రామాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనం గా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు తల్లి పాల ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాలు బిడ్డకు సంజీవనిలా పని చేస్తుందని, తల్లి పాల ద్వారా అన్ని పోషకాలు బిడ్డకు అందుతాయని అన్నారు. శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే మొదటి ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే పట్టించాలని పాలిచ్చే తల్లులు పోషకాహారం తీసుకోవాలని, ప్రభుత్వం గర్భిణులకు, బాలింతలకు, చంటి బిడ్డలకు అంగన్‌వాడీ ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయ్ జెడ్పిటిసి గుడాల అరుణ, సూపర్వైజర్లు సరస్వతి మమత నాగరాణి రమాదేవి భాగ్యలక్ష్మి వీణ తోపాటు అంగన్వాడీ టీచర్లుసత్యవాణిసుజాత గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం నూతన కార్యవర్గం ప్రమాణ శ్రీకారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం రాత్రి స్థానిక ఓ వేడుకల మందిరంలో జరిగింది. క్లబ్బు అధ్యక్షుడు ఎలికట్టే నరేందర్ అధ్యక్షతన జరిగిన మిలీనియం క్లబ్ 22వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పూర్వ జిల్లా గవర్నర్ క న్న పరశురాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సభ్యులను ప్రతి క్లబ్‌లో పెంచాలని మిలీనియం సభ్యులను కోరారు. క్లబ్బు అధ్యక్షునిగా కాముని శ్రీనివాస బాబు, కార్యదర్శిగా గదె వెంకటేశ్వర్లు, కోశాధికారిగా జిల్లా శ్రీనివాస్, కార్యవర్గం చేత లయన్స్ క్లబ్ రెండవ 3 20 ఎఫ్ గవర్నర్ డాక్టర్ కే.చంద్రశేఖర్ ఆర్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ మిలీనియం క్లబ్ సేవలను ఇంకా విస్తరిస్తూ జిల్లాలో ముందుండే విధంగా సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు సభ్యులు శ్రీరాం శ్రీనివాస్, కుర్రెముల యాదగిరి, ఏనుగు నర్సిరెడ్డి, రంగరాజు ప్రవీణ, బైరి వెంకటేశ్వర్లు, లయన్ లేడీస్ కాముని లలిత, అనిత, విజయ, మాధవి, సునంద, సంధ్యారాణి, బాలహంస పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : ఎంపీటీసీ నర్సయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ బలోపేతానికి గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్యే పెద్దలు కొమ్మూరి ప్రతాపరెడ్డి నియమించిన సందర్భంగా పెద్దలు ఏఐసీసి అధ్యక్షులు మల్లికార్జున కార్గేకి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కాంగ్రెస్ పార్టీ అతీరద మహారాదులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య, లింగాలగణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, ఓబిసి సెల్ మండల ప్రెసిడెంట్ బర్ల కుమార్, లింగాలగణపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాజ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నీల మొహన్, కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం ఉపేందర్, యూత్ అధ్యక్షులు ఆనంద్, యూత్ నాయకులు గోలకొండ నాగరాజు, ఉప్పలయ్య, రాజు, నరసింహులు, బీములు, సత్తయ్య, లింగరాజు, ఉప సర్పంచ్ కెమిడి కొమరయ్య, అశోక్, కృష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు.



గుడిసె వాసులకు గృహలక్ష్మీ ఇల్లు నిర్మించాలి

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-లింగాలఘనపురం

గూడు లేని గుడిసె వాసులకు గృహలక్ష్మీ పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ మండల నాయకులు తుడి దేవాదానం గోసంగి శంకరయ్య ఆధ్వర్యంలో గుడిసె వాసులతో ధర్నా చేపట్టారు.వివిధ డిమాండ్ కూడిన వినతి పత్రంను తహశీల్దార్ ఆర్ఐ వెంకటేశ్వర్లుకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పటేల్ గూడెం కాచం కృష్ణమూర్తి నగర్ గుడిసె వాసులు 7 ఎకరాల 23 గుంటల స్థలంలో 850మంది గుడిసెలు వేసుకుని గత సంవత్సరం నుండి ఇక్కడే నివసిస్తున్నారు వారికి గృహలక్ష్మి పథకం అమలు పరిచి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఇవ్వాలని నీటి సదుపాయంతో పాటు కరెంటు సదుపాయం కల్పించాలని ఎంపీడీవో ఎమ్మార్వో ఆఫీస్‌ల ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తోడి దేవదానం, కడారి శ్రీను, కర్రె నరేష్, గుగ్గిళ్ళ సుధాకర్, కోరికొప్పుల యాకన్న, పలమాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేయమనగా వేల సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేశారు. కొన్ని గ్రామాలలో ఇల్లు కట్టి ప్రజలకు పంచినను, మెజార్టీ గ్రామాలలో ఇంకా ఇండ్ల నిర్మాణం పూర్తికాలేదు. కాగా ఇటీవల ప్రభుత్వం వారం రోజుల్లో ఇంటి నిర్మాణం కొరకు గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల ఆర్థిక సాయంకు గాను దరఖాస్తు చేయమంటే గురువారం చివరి తేదీ కావడంతో జనం బారులు తీరారు. గత నెలలో బీసీ కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేయమనగా దరఖాస్తు చేయుటకు సరిపోయినంత సమయం ఇవ్వకపోవడంతో ప్రజలు మీసేవ చుట్టూ, రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి, తిరిగి అలసిపోయామని అంటున్నారు. ఇంకనూ మైనార్టీ తెగకు సంబంధించి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తుల వెల్లువ కొనసాగుతూనే ఉన్నది. ప్రభుత్వ పాలన కాల పరిమితి దగ్గర పడటంతో ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ప్రకటన చేయడంతో జనమంతా అయోమయం అవుతున్నారు. ఇలాగానే గతంలో అనేక సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసినను అమలు కాకపోవటంతో చివరిసారి మరొకసారి చేద్దామన్న ఆలోచన ఉన్నట్టు ప్రజలు అనుకుంటున్నారు.

రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయండి

నవతెలంగాణ-పాలకుర్తి

పద్మశాలీల ఆత్మగౌరవం కోసం పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి రాజకీయ యుద్ధభేరి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్‌తో కలిసి సారయ్య మాట్లాడుతూ ఈనెల 13న కోరుట్లలో పద్మశాలి సంఘం రాజకీయ యుద్ధభేరిని నిర్వహిస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీల ఆత్మగౌరవం కోసం బీసీలలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలిలకు గుర్తింపు, గౌరవం, సమన్యాయం కోసం పద్మశాలిల రాజ్యాధికార సాధన కోసం ఛలో కోరుట్ల కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎక్కువ త్యాగాలు చేసి అత్యధికంగా నష్టపోయిన పద్మశాలిలు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. పద్మశాలి సంఘం రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడారపు సుధాకర్ నేత, మండల కోశాధికారి కూరపాటి సుదర్శన్, మండల నాయకులు దేవసాని కపాకర్, పద్మశాలి మండల నాయకులు చక్రాల రఘు, చిలుకమారి సోమేశ్వర్, వైట్ల రామ్మూర్తి, మాచర్ల అనిల్, ఈగ శ్రీను, పోగు చిరంజీవి, రాపోలు తిరుపతిలు పాల్గొన్నారు.

భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలు వీఆర్ఏలు

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా ఉన్న వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి వారిని పేస్కేలు ఉద్యోగులుగా నియమించడం హర్షనీయమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లాలో బాలాజీ ఫంక్షన్ హాల్‌లో, వీఆర్ఏలకు ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్సీ రవీందర్రావు, కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉద్యోగులతో కలిసి కేక్‌కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న16,758 మంది వీఆర్ఏల ఉద్యోగాలను క్రమబద్ధికరిస్తూ, తెలంగాణ సర్కారు జీవో నంబర్ 81ను జారీ చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 20,555 మందికిగాను 61 ఏండ్లలోపు వారు 16,758 మంది ఉన్నారు. అనిప్రతి శాఖ బలోపేతం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, పదో తరగతి వరకు చదివిన వారికి లాస్ట్ గ్రేడ్ సర్వీస్ (ఆఫీస్ సబార్డినేట్), ఇంటర్ చదివిన వారికి రికార్డ్ అసిస్టెంట్, డిగ్రీ, ఆపై విద్యార్హత ఉన్నవారికి జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ వర్తింపజేయడం జరిగింది అన్నారు. రెవెన్యూ శాఖలో 2,451 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 2,113 రికార్డ్ అసిస్టెంట్, 679 ఆఫీస్ సబార్డినేట్/చైన్‌మెన్, పురపాలక శాఖలో 1,266 వార్డు ఆఫీసర్, ఇరిగేషన్ శాఖలో 5,073 లష్కర్/హెల్పర్, మిషన్ భగీరథలో 3,372 హెల్పర్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. సమైక్య పాలనలో వీఆర్ఏలను తలారులుగానే పిలిచారు తప్ప, వారి కష్టాలకు తగిన గుర్తింపు ఇవ్వలేదు అన్నారు. కానీ తెలంగాణ రాగానే సీఎం కేసీఆర్ తమకు గౌరవ వేతనం ఇచ్చారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వారికి పదోన్నతులు ఇస్తూ, మునిసిపాలిటీ, పంచాయతీ, నీటిపారుదల శాఖలలో వారి అర్హతలను బట్టి ఉద్యోగాలను కేటాయించడంతో ఉద్యోగుల వారి కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.61 ఏండ్లు దాటిన, విధినిర్వహణలో మరణించిన, అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేనివారి పిల్లలకూ కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసు చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బానోత్ శకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ శశాంక, అదరపు కలెక్టర్ డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి, పంచాయతీ శాఖ అధికారి నర్మద, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 12న ర్యాలీ ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నరసింహులపేట

ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి (విఎస్‌పిసి) ఆధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ర్యాలీ మరియు ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. నరసింహులపేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై ఆగస్టు 12న జిల్లా కేంద్రం మహబూబాబాద్‌లో ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి కమిటీ వేయాలని జులై 1 నుండి ఇంటీరియర్ రిలీఫ్ (ఐఆర్) మంజూరు చేయాలని, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు వి.వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శి వై.క్రాంతి కుమార్,యూటీఎఫ్ నాయకులు యు.వెంకటేశ్వర్లు, జి.వెంకట్రాం నరసయ్య, చిదిమెళ్ళ బిక్షం, జి.సంధ్యశేఖర్, వర కుమార్ లింగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలి

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, మహాధర్నా - సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

నరేంద్ర మోదీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నదని క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహపడావ్‌లో భాగంగా రెండవ రోజు జిల్లా కేంద్రంలోని ఓసి క్లబ్ నుండి ర్యాలీగా బయలుదేరి నెహ్రూ సెంటర్ మీదుగా ధర్నాచౌక్ వద్దకు చేరుకున్నారు. అనంతరం సిఐటియు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు యస్‌కే.మదార్, కొత్తపల్లి రవి, చంద్రమౌళి అధ్యక్ష వర్గంగా బహిరంగ సభ జరిగింది. ఈ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్ సారధి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శులు బిల్లకంటి సూర్యం, హెచ్.లింగన్న, యస్.శ్రీధర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పౌరులకున్న ప్రాథమిక హక్కులను సైతం పాతరేస్తున్నదని, కులం, మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టతున్నదని, సామాన్యులపై భారాలు సంపన్నులకు వరాలు అందించే విధంగా పాలన సాగిస్తున్నదని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ముతున్నదని విమర్శించారు. అనేక త్యాగాలు, రక్త తర్పణతో బ్రిటిష్ పాలకులపై పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంటులో చట్టం చేయటం వలన కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి మంగళం పాడిందని, సమ్మె హక్కును కాలరాస్తుందని, పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలివేటు వేస్తున్నదని, 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెస్తుందని విమర్శించారు. అంగన్వాడీ,ఆశా, ఐకేపీ వివోఏ, మిడ్డే మీల్స్, సెకెండ్ ఏయన్‌యం వంటి తదితర స్కీం వర్కర్లు ఉద్యోగ భద్రతకు నోచుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల యాజమాన్యాల లాభాల కోరల్లో కార్మికుల జీవితాలను బలి చేస్తుందని విమర్శించారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న కనీస వేతనం నెలకు 26 వేలు రూపాయలు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులలో కేంద్రం బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను, మతోన్మాద విధానాలను కార్మిక లోకం ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో వివిధ కార్మిక సంఘాల నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, మల్లయ్య, మల్లేశం, శ్రీనివాస్, భాస్కర్, శ్రావణ్, బిల్డింగ్, హమాలి, అంగన్వాడీ, సెకెండ్ ఏయన్‌యం, మిడ్డేమీల్స్, ట్రాన్స్ పోర్ట్ రంగాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సీఎం నిర్ణయం వీఆర్ఏల జీవితాల్లో వెలుగు నింపింది

నవతెలంగాణ-జనగామ/లింగాలఘనపురం



సీఎం కెసిఆర్ వీఆర్ఏలను రెగ్యులరైజేషన్‌తో పాటు వివిధ శాఖలకు కేటాయించడం వారి జీవితాలకు భరోసా, వెలుగులు నింపినట్లు అయిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం స్థానిక భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జనగామ జిల్లాలోని వీఆర్ఏల రెగ్యులరైజేషన్‌తోపాటు వారిని వివిధ శాఖలకు కేటాయించిన ఆర్డర్స్‌ను ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివలింగయ్యలతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 20,555 మంది వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని తెలిపారు.జనగామ జిల్లాలో 314 మందికి ప్రభుత్వ ఉత్తర్వులు పంపిణీ పూర్తయింది అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గత నెల 24న జీవో 81ని విడుదల చేస్తూ వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిందన్నారు.అప్పట్లో పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కిందన్నారు. గతంలో భూస్వామ్య వ్యవస్థకు ప్రతిరూపంగా కొనసాగుతున్న వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి, వేలాది కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించడం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇలా గొప్ప నిర్ణయాలు తీసుకోలేదన్నారు. గ్రామంలో ఏ ఇతర శాఖ అధికారి వచ్చినా వీఆర్ఏలు అందుబాటులో ఉండేవారన్నారు.గత కొన్ని సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో ఇబ్బదులు పడ్డారని తెలిపారు. శ్రమకు తగిన వేతనం రాక పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు అని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమను గుర్తించి పేస్కేల్ విధానాన్ని అమలు చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. వీఆర్ఏల రెగ్యులరైజ్‌కు సీఎం కేసీఆర్ ఆమోదముద్ర వేయడంపై చిరుద్యోగుల్లో సంబురం అంబరాన్నంటిందని తెలిపారు. ఆయా శాఖలకు వివిధ గ్రేడులలో కేటాయించిన వారు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు రాజయ్య ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందరికీ న్యాయం చేస్తూ అనేకమంది నిర్లక్ష్యానికి గురైన ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ చరిత్రలో నిలిచిపోయిన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని, డిసిపి సీతారాం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్టారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ది లింగం, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.హరి ప్రసాద్, కార్యదర్శి పి.రవీందర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు కాజా షరీఫ్, కార్యదర్శి శ్రీనివాస్, వీఆర్ఏల అసోసియేషన్ జయరాజ్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇంతకాలం ఉత్కంఠభరితంగా కొనసాగినా చిట్ట చివరికి అందరూ అనుకున్నట్లుగానే జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి మాజీ శాసనసభ్యులు పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డినే వరించింది. ఆయనను నియమిస్తూ బుధవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన అనంతరం జంగా రాఘవరెడ్డిని జనగామ జిల్లా మొట్టమొదటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అధిస్టానం నియమించిన విషయం తెలిసిందే. ఆయన పదవీకాలం ముగిసిన తర్వాత డిసిసి అధ్యక్షులుగా ఎవరికి అవకాశం కల్పించాలననే విషయంలో నాయకులు వర్గాలుగా విడిపోయారు. తమవర్గం వారికి ఇవ్వాలంటూ ఎవరికి వారే అధిష్టానం వద్ద పట్టు పట్టారు. దాంతో ఎటు పాలు పోనీ అధిష్టానం మిగతా జిల్లాల పార్టీ అధ్యక్షులను ప్రకటించినప్పటికీ జనగామ డిసిసి పదవిని పెండింగ్‌లో పెట్టింది. టిపిసిసి మాజీ అధ్యక్షులు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అధిష్టానం వద్ద అడ్డుకోవడంతో డిసిసి పదవి కేటాయింపులో కాలయాపన జరిగింది. జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి వలస వెళ్లినప్పటి నుండి దాదాపు సంవత్సరం కాలంగా డిసిసి పదవి నాయకులను ఊరిస్తూ వచ్చింది. చాలా సందర్భాల్లో కొమ్మూరి ప్రతాపరెడ్డికి డిసిసి పదవి వచ్చిందంటూ ప్రచారాలు కూడా జరిగాయి. పది సంవత్సరాలుగా కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామలో కార్యాలయం ఏర్పాటు చేసుకొని కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటున్నారు.

రాజకీయ ప్రస్థానం :

చేర్యాల (పాత) నియోజకవర్గంలోని (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా) మద్దూరు మండలం నర్సాయపల్లె గ్రామానికి చెందిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సెక్రటేరియట్‌లో అధికారిగా ఉద్యోగం చేస్తున్న సమయంలో ఎన్టీ రామారావు క్యాబినెట్లో మంత్రిగా ఉన్న చేర్యాల శాసనసభ్యులు నిమ్మ రాజిరెడ్డి వద్ద పీఎస్‌గా విధులు నిర్వహించారు. ప్రతాపరెడ్డికి భార్య అరుణ, ఇరువురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరపున నర్మేట జడ్పిటిసిగా పోటీ చేసి గెలుపొందారు. టిఆర్ఎస్ ఆవిర్భావ సమయంలో పార్టీ మనుగడకు వెన్నుదన్నుగా నిలిచారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పొత్తులో భాగంగా చేర్యాల నియోజకవర్గ సిట్టింగ్ స్థానం అయినప్పటికీని కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్‌కు వదిలివేసింది. 2004 ఏప్రిల్ 20న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో కూడా ఆయన అక్కడి నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత శాసనసభ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా చేర్యాల నియోజకవర్గం కనుమరుగై జనగామలో కలిసి పోయింది. 2014 శాసనసభ ఎన్నికల్లో ప్రతాపరెడ్డి బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమి చెందారు. 2018లో జరిగిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరి పొన్నాల లక్ష్మయ్యకు మద్దతుగా నిలిచారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు పొన్నాల లక్ష్మయ్య కొమ్మూరి ప్రతాపరెడ్డి రెండు వర్గాలుగా విడిపోయారు. ఎట్టకేలకు జిల్లా పార్టీ అధ్యక్ష పదవి కొమ్మూరు ప్రతాప్ రెడ్డికి రావడంతో కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాలుస్తూ గురువారం స్వీట్లను పంపిణీ చేశారు.

పీసీసీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు ప్రతాపరెడ్డికి కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్ష పదవి దక్కడడంతో ఆ పార్టీ శ్రేణులు గురువారం సంబరాలు చేసుకున్నాయి. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయము (శామీర్పేట) నుండి జనగామ ఆర్టీసీ చౌరస్తా వరకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకురాళ్ల బైకు ర్యాలీ తీశారు. చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిటాకోడు పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, జిల్లా నాయకులు ఉడత రవి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు,పిట్టలసతీష్, చూడల సిద్ద య్య, పటూరి శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, చిర్ర సత్యనారాయణరెడ్డి, బైరగోని చంద్రం, దాసరి క్రాంతి, సిద్దంకి సర్పంచి నిర్మల పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-జనగామ



కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు పై ఉద్యమాలు ఉధృతం చేయాలని కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలనీ,దేశ పాలన నుండి మోడీ గద్దె దిగాలని క్విట్ మోడీ అంటూ సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ నందు నిరసన ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో రవీందర్‌కి నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడారు. దేశం నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టడం కోసం ఇచ్చిన పిలుపు క్విట్ ఇండియా పోరాటస్ఫూర్తితో కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఉపసంహరించుకునే అంతవరకు పోరాడాలన్నారు. బీజేపీ మోడీ ప్రభుత్వం దేశ సంపదలను కార్పొరేట్ ధనవంతులకు అమ్ముతూ దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తూ కార్పొరేట్‌ల సేవలో మునిగిపోయారనీ విమర్శించారు. దేశాన్ని పాలించే అధికారం మోడీ ప్రభుత్వానికి లేదని పాలన నుండి తొలగిపోవాలని క్విట్ మోడీ,క్విట్ బిజెపి అని విమర్శించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ వ్యాపితంగా కార్మికులు,ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలలో పాల్గొంటున్నారని తెలియజేశారు. స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మికుల ఎనిమిది గంటల పని దినాన్ని పన్నెండు గంటలకు పెంచుతూ చట్టాలను తీసుకువచ్చిందనీ లని విమర్శించారు. కార్మిక వ్యతిరేకమైన విధానాలను మానుకోవాలని కేంద్ర ప్రభుత్వ స్కీములైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం ఐకెపి వివో ఏలు తగిన బడ్జెట్ను పెంచి గ్రామపంచాయతీ వార్కర్ల్లో ఇతర కార్మికులందరికీ కనీస వేతనం నెల 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు వీటితోపాటు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణను వెంటనే నిలుపుదల చేసి ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడే వారి పై కేంద్ర ప్రభుత్వం నియంతత్వంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు అక్రమ నిర్బంధాలు ప్రయోగిస్తూ నియంతత్వంగా పరిపాలిస్తున్నదని విమర్శించారు. వీటికి తోడు విద్యుత్, రైల్వే ప్రైవేటీకరణ వల్ల దేశంలోని రైతులకు సామాన్య ప్రజలకు పెనుభారంగా మారుతుందని విమర్శించారు. కార్పొరేట్ ధనవంతుల లాభాల కొరకే బిజెపి కేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు.విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసి ప్రైవేటు విధానాన్ని పూర్తిగా రూపుమాపాలని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులు ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేసి అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేసి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు, ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ సూపరెండెంట్ రవీందర్ గారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ రైతు సంఘం నాయకులు రామవత్ మీట్యా నాయక్, సిఐటియు రైతు సంఘం వ్యవసాయ సంఘం జిల్లా మండల నాయకులు గోసంగి శంకరయ్య, మంగ బీరయ్య, అన్నేబోయిన రాజు, మల్లేష్ రాజ్, బోట్ల వెంకటేష్, నరేష్, సుధాకర్, దేవదానం, యాకన్న, సాయి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణలో...

యూటీఎఫ్ ముందుండి పోరాడుతుంది

నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయుల హక్కుల సాధనలో యుటిఎఫ్ ముందుండి పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు అన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాల వేడుక సందర్భంగా ఆ సంఘం జెండాను ఆకుల శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని యజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల హక్కుల కోసం, ఒక చారిత్రక అవసరంగా ఆగస్టు 10 ,1974వ సంవత్సరంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భవించి, 50వ వసంతంలోకి అడుగిడి స్వర్ణోత్సవాలకు సిద్ధం కావడం గొప్ప విషయమన్నారు.ఆవిర్భావం నుండి తన లక్ష్యాల కోసం పనిచేస్తూ, ఉమ్మడి రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఎదిగిందన్నారు.రాష్ట్రాలు వేరు అయిన సందర్భంలో ఏపీలో యూటీఫ్‌గా కొనసాగుతూ మన తెలంగాణలో టీఎస్ యుటిఎఫ్‌గా రూపాంతరం చెందిందన్నారు. ఉపాధ్యాయ, విద్యా రంగాల అభివృద్ధి కొరకు నిరంతరంగా పనిచేస్తూ రెండు రాష్ట్రాలలో ఛాంపియన్ సంఘాలుగా ముందువరుసలో ఉన్నాయన్నారు.ఒక లక్ష్యం కోసం పనిచేసే నాయకత్వాల వల్లే ఇది సాధ్యం అయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జనగామ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగరాజు ,శ్రీనివాస్ నర్మెట్ట అధ్యక్షులు ఆగయ్య బచ్చన్నపేట్ ప్ర.కార్యదర్శి కనకయ్య, లింగాలఘనపూర్ ప్ర.కార్యదర్శి కృష్ణ, సీనియర్ నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

11న కురవి మండల సీపీఎం కార్యాలయ ప్రారంభం



నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి మండల కేంద్రంలో ఈనెల 11న సిపిఎం నూతన కార్యాలయాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య ప్రారంభించనున్నట్టు పార్టీ మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య వెల్లడించారు. బుధవారం నల్లపు సుధాకర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో కోటయ్య మాట్లాడుతూ కొరవి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని 11 వ తేదీన ప్రారంభం చేయనున్నట్లు ఈ సందర్భంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. కావున ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, పార్టీ అభిమానులు ఈ సభను జయప్రదం చేయాలని కోటయ్య కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు మాలోత్ కిషన్, కట్ల కష్టయ్య, తగరం తిరుపతి, మల్సూర్, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి గృహలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన వేముల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దశదిన కార్యక్రమానికి గురువారం మంత్రి ఎర్రబెల్లి హాజరై, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పథకాన్ని అమలు చేస్తామన్నారు. స్లాబ్ ఇల్లు ఉన్న వారు, జీవో 59 కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అనర్హులన్నారు. గ్రామంలో ఉన్న పాత ఇల్లుకాని, స్థలాలకుకానీ దస్తావేజులు ఉండవు కాబట్టి ఇంటి నంబర్ ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లబ్దిదారుల జాబితాను జిల్లా మంత్రి, కలెక్టర్ రూపొందిస్తారన్నారు. పట్టణ ప్రాంతాలకు చెందిన దరఖాస్తుదారులు మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామానికి 'గహలక్ష్మీ' పథకాన్ని మంజూరు చేసినందుకు, రెండో విడత గొర్రెల పంపిణీ యూనిట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు, మంత్రి ఎర్రబెల్లిని సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, స్థానిక సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్, సీనియర్ నాయకులు బొమ్మెరబోయిన రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలకొండ కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ శంకర్ రావు, మండల ప్రచార కార్యదర్శులు లింగాల రమేష్, పులిగిల్ల పూర్ణచందర్, గ్రామ పార్టీ కార్యదర్శి చిలుకమర్తి సత్తయ్య, పోచారం గ్రామ పార్టీ అధ్యక్షుడు కూకట్ల వీరన్న, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రసాని రాంమూర్తి, యాదవ సంఘం నాయకులు నిమ్మల శ్రీనివాస్, పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య, మండల యూత్ ఉపాధ్యక్షుడు కూకట్ల యాకన్న, మండల విద్యార్థి సెల్ ఉపాధ్యక్షుడు మంకాల దయాకర్, కేశబోయిన కేషాలు, కోట అశోక్, మంకాల మురళి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నంబూరి మధు



నవతెలంగాణ-బయ్యారం

గృహలక్ష్మి పథకం కింద ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఉంటే మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి అందిస్తామని చెప్పి కేవలం మూడు రోజుల సమయం ఇచ్చి దరఖాస్తులు పెట్టుకోమని చెప్పి ఈ మూడు రోజుల్లోనే కులం, ఆదాయం ధృవీకరణ పత్రాలను తదితర కుప్పలుగా సర్టిఫికెట్లు సమకూర్చుకోమని చెప్పడం, దీనితో సమయం సరిపోదని, దీంతో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చూస్తుంటే ఇచ్చినట్లే ఇచ్చి ఈ పథకాన్ని ఆటంకాన్ని కలిగించే విషయంగా కనిపిస్తుందని తక్షణం ఈ వైఖరిని మానుకోవాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నంబూరి మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబ్బున్న బడాబాబులు అక్రమంగా ఆక్రమించుకున్న వేలాది ఎకరాలు కోట్లాది రూపాయల విలువలేసే ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించడం కొరకు నెలల తరబడి గడి విచ్చిన ప్రభుత్వం ప్రజలను మద్యం మత్తులో ముంచి ఎందుకు పనికి రాకుండా చేసే ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తు గడువును కూడా పొడిగిస్తున్న ప్రభుత్వం పేదలకు ఇంటి భాగ్యం కలిగించే గహలక్ష్మీ పథకం దరఖాస్తులకు కేవలం మూడు రోజులు గడువు ఇవ్వడం పేదలను అపహాస్యం చేయడం తప్ప మరొకటి లేదని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు దరఖాస్తులు తీసుకొని ఎలాంటి ఎకనాలెడ్జ్మెంట్ ఇవ్వకుండా తీసుకుంటున్నారన్నారు. దీంతో అప్లికేషన్స్ ఏమైందో తెలుసుకొని ప్రజలు ప్రశ్నించే అవకాశం లేకుండా చేస్తున్నారని, దరఖాస్తు చేసుకోవడానికి లబ్దిదారులకు సమయం ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా ఇల్లు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధం లేకుండా ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

పేద విద్యార్థులు 115 మందికి ఉచిత బస్ పాస్‌లు

నవతెలంగాణ-ములుగు

పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి రవాణా అడ్డుకారాదని జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం ఆమె ములుగు మండలంలోని మోడల్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థినులైన 115 మంది ఆర్టీసీ బస్ లో ప్రయాణించి పాఠశాలకు చేరుకునేందుకు ఉచితంగా బస్పాసులను జెడ్పీ చైర్ పర్సన్ స్వంత ఖర్చులతో అందజేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని,ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే కార్పోరేట్ కు దీటుగా విద్యార్థులకు విద్యా భోధన జరుగుతుందని, విద్యార్థులు ప్రభుత్వం అందజేసే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె అనుసూచించారు. ఈ కార్యక్రమంలో జాకారం సర్పంచ్ రమేష్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్, కో ఆప్షన్ సభ్యుడు రియాజ్,ఇంచర్ల పిఏసిఎస్ చైర్మెన్ రాములు,రమేష్ రెడ్డి,బిక్ష పతి,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌ను సందర్శించిన భూక్య దేవ్ సింగ్

నవతెలంగాణ-ములుగు



ఇంచర్ల గ్రామపంచాయతీ సమీపంలోని అంబేద్కర్ నగర్లో ములుగు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి భూక్య దేవ్ సింగ్ గురువారం సందర్శించారు. మూడు సంవత్సరాలుగా ఇల్లు లేని పేదలకు ఇప్పటివరకు ఇంటి స్థలాలు ప్రభుత్వం ఇవ్వకపోవడం బాధాకరమని దేవ్ సింగ్ అన్నారు. రాబోయే ప్రభుత్వం కచ్చితంగా ఈ గుడిసె వాసులకు ఇంటి స్థలంతో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ అధ్యక్షులు గాదె శంకర్, ప్రధాన కార్యదర్శి దండ బోయిన కుమార్, కోశాధికారి మార్తా రజిత ప్రచార కార్యదర్శి భూక్య హుస్సేన్, కార్యవర్గ సభ్యులు అజ్మీర రతన్, సుజాత, సావిత్రి, లాలమ్మ రేష్మలు తదితరులు పాల్గొన్నారు.

ఈవియం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ములుగు



ఈవిఎం గోడౌన్‌ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్‌లను, స్ట్రాంగ్ రూమును ప్రతి నెలకు ఒక్కసారి పరిశీలించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు కూడ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం గోడౌన్ పరిసరాలను పరిశీలించి పలు విషయాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ శివసాయి రామ్, బీజేపీ మహేందర్, రమేష్,సీపీఐ మల్లికార్జున్, రవి, బీఎస్పీ నరేష్, ఐఎన్సి శంకర్, సీపీఎం రాజేందర్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ మజర్ అలీ, ఎన్నికల డిటిఏం విజయ్, అనీజ్ ఫాతిమా పాల్గొన్నారు.

ముగిసిన వాలీ బాల్ టోర్నీ

నవతెలంగాణ-వాజేడు



ఆదివాసీ దినోత్సవం సందర్భంగా, ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి కొంగల జట్టు గెలుచుకోగా,రెండొవ స్థానం పూసురు మూడో బహుమతి వాజెడు (పెనుగోలు కాలనీ)గెలుచుకున్నాయి. మొదటి బహుమతి 10116లు సీల్డ్ రెండో బహుమతి 7116లు సీల్డ్ మూడో బహుమతి 5116 సీల్డ్‌లు గెలుపొందిన వారికీ అందించటం జరిగింది. గెలుపొందిన వారికీ బహు మతులు కృష్ణాపురం సర్పంచ్ పూనెం నాగచంద్ర, సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసు లు వారి హక్కుల కోసం రానున్న కాలంలో పోరాడాలని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గిరిజన చట్టాలను సవరించాలని ప్రయత్నం చేరెస్తుందని ఆదివాసు లు సంఘటితంగా పోరాడుతేనే తప్ప బిజెపి చర్యలను తిప్పికొట్టాలేమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మడే నాగేశ్వరావు, వాసం ఆనందరావు, తింగ బుచ్చయ్య, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పూనెం విజబాబు, పూనెం నవీన్, సోనప కిరణ్ మడే వేణు, తదితరలు పాల్గొన్నారు.

జారుడుబండ గుత్తి కోయ గూడెంలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి జారుడు బండ గుత్తి కోయ గూడెంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ తెలిపారు. రాను పోను 14 కిలోమీటర్లు ఎలాంటి వాహనం వెళ్లేందుకు వీలు కానీ ఈ గూడెంలో కాలినడకన వెళ్లి వైద్య సిబ్బంది హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ క్యాంపులో 63 మంది పరీక్ష నిర్వహిం చడం జరిగింది. దోమతెరల పంపిణీ చేయడం జరిగిందనీ, హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే చేయడం జరిగిందనీ డాక్టర్ సుకుమార్ అన్నారు. వీరిలో ఆరుగురికి జ్వరం, 02 మలేరియా పాజిటివ్, 1 చూడడం జరిగిందనీ, వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో భయంకరమైన దోమల నుండి రక్షణ పొందేందుకు దోమతెరలు పంపిణీ చేయక వాటిని వినియోగించే విధానాన్ని డాక్టర్ సుకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ జంపయ్య కృష్ణయ్య పాల్గొనడం జరిగింది.

ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాల పండగ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి గురువారం బోనాల పండగను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి ఒక్కపొద్దు ఉన్న మహిళలు నియమనిష్టలతో ముత్యాలమ్మ తల్లికి బోనం వండి పసుపు కుంకుమలతో అలంకరించి పూలు వేపాకుల దండలను వేసి బోనం ఎత్తుకొని గుంపులు గుంపులుగా శివ సత్తుల పూనకాలతో బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. మహిళలు వెంట తీసుకుని వచ్చిన చీర సారే లని అమ్మవారి ముందు ఉంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వర్షం కాలంలో కుటుంబం అంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ నృత్యాలు చేస్తూ సంతోషంగా బోనాల పండుగను నిర్వహించారు. కొందరు డప్పు చప్పుళ్ళు మరికొందరు డిజె సౌండ్‌లతో సంబరాలు జరుపుకున్నారు.

ప్రతి రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా

మూడు దశల్లో సర్వే చేయాలి

గణాంకశాఖ ఉప సంచాలకులు సురభి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ములుగు

ప్రతి రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్ మూ డు దశల్లో సర్వే చేయాలని గణాంకశాఖ ఉప సంచాల కులు సురభి వెంకటేశ్వర్లు తెలిపారు. ములుగు జిల్లాలోని 9 మండలల వ్యవసాయ ఆధికారులు, వ్యవసా య విస్తరణ అధికారులు, మండల ప్రణాళిక, గణాంకా అధికారులకు వ్యవ సాయ గణన 2021-22 కొరకు క్షేత్రస్థాయి సిబ్బందికి జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమమును ములుగు రైతు వేదికలో గురువారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గణాంకశాఖ ఉపసంచాలకులు సురభి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని 336 రెవెన్యూ గ్రామాలలో 11వ వ్యవసాయ గణనను 2021-2022ని ప్రామాణిక సంవత్సరం తెసుకొని, ప్రతి రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా మూడు దశల్లో సర్వే చేస్తారని తెలిపారు. మొదటి దశలో రైతు వారి వ్యవసాయ కమత వివరములు సర్వే చేస్తారని తెలిపారు. ఈ సర్వే ద్వారా వ్యవసాయ స్థితిగతులు తెలుసుకోవడంతోపాటు అభివృద్ధి ప్రణాళిక సామాజిక ఆర్థిక విధాన రూపకల్పనకి ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలి పారు. ఈ దశల్లో కమతాల వారిగా విస్తీర్ణం యజమాని సాగుదారుని వివరాలు సామాజిక వర్గాల వారీగా సాగుదారుల లింగ భేదాలు ఏఏ పంటలు పండిస్తు న్నారని, నీటి వినియోగం సాగునీటి వనరుల వివరాలు గణించనున్నట్లు తెలిపారు. మాస్టర్ ట్రైనర్ బి కవిత, ఉప గణాంక అధికారి వ్యవసాయ గణన ఉద్దేశాలు, మొబైలు యాప్ ద్వారా సర్వే చేసే విధానం, సర్వే పదాలు నిర్వచనాలు వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి కెపే.గౌస్‌హైదర్ మాట్లాడుతూ అందరూ వ్యవసాయ విస్తరణ అధికారులు పూర్తివివరాలతో సర్వే పూర్తి చేసి ప్రత్యేకంగా రూపొం దించిన యాప్ ద్వారా వెబ్‌సైటులో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈసర్వే ఈనెల 15పూర్తి చేయాలని చెప్పారు.జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ఎం.ప్రకాష్ మాట్లాడుతూములుగు జిల్లాలో 336 రెవెన్యూ గ్రామాల్లో 31 మంది గణకులు 9 మంది సూపర్వై జర్లు 9 మంది ఎంఏవోలు కలిసి ఈ సర్వే చేస్తారని తెలిపారు. ఈకార్యక్ర మంలో జిల్లాలోని వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్, అందరు మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల ప్ర ణాళిక, గణాంక అధికారులతో పాటు ములుగు డివిజన్ ఉపగణాంక అధికారి, యు.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఏలకు ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులు

నవతెలంగాణ-ములుగు



విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖలకు కేటాయించిన గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ) బాధ్యతయుతంగా విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 125 మంది విఆర్ఏలకు వివిధ శాఖల యందు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక ఉత్తర్వును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వేణు గోపాల్‌లతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ నిన్నటి వరకు జిల్లాలోని గ్రామాలలో గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ)గా విధులు నిర్వహించిన విఆర్ఏలను ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 81 ద్వారా వారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ ఆఫీసు సబార్డినేట్, హెల్పర్‌లు మరియు వార్డు మెంబర్లుగా ప్రభుత్వం నియమిస్తూ చారిత్మాత్మక నిర్ణయాన్ని తీసుకుందని. దీనితో విఆర్ఏల గౌరవం పెరగడంతో సార్ అని పిలిపించుకునే స్థితికి సీయం కేసిఆర్ చేర్చారన్నారు.గ్రామంలో ఏం జరిగిన అందరికంటే ముందు అక్కడ ఉండే విఆర్ఏలు తెలుస్తుందని, అందరు ఆత్మగౌరవంతో సగౌరవంగా బ్రతకాలని, విఆర్ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేసి వారివారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో ఉద్యోగాల్లో నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వ శాఖల్లో నియమితులైన వారు తమ సర్వీసు పదిమందికి ఉపయోగపడేలా, న్యాయాన్ని సహాయ సహకారాలను అందించి ప్రజల మన్నలను పొందాలని, భవిష్యత్తులో పదోన్నతులు పొందిఅభివృద్ధిని సాదించాలని ఆకాంక్షించారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామ రెవిన్యూ సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి పే స్కెల్, అన్ని సౌకర్యాల అమలుకు నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో 150 మంది గ్రామ రెవిన్యూ సహాయకులు ఉండగా,125 మంది గ్రామ రెవిన్యూ సహాయకులను జిల్లా కు కేటాయించినట్లు, వీరిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 6 మందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 25 మంది 61 సంవత్సరాల వయస్సు పైబడినవారు ఉన్నారన్నారు. విద్యార్హతలను బట్టి పోస్టుల నియామకం చేశామన్నారు. పదో తరగతి లోపు విద్యార్హత ఉన్నవారికి లష్కర్, పదో తరగతి విద్యార్హత ఉన్నవారికి ఆఫీస్ సబార్డినెట్, ఇంటర్మీడియట్ విద్యార్హత ఉన్నవారికి రికార్డ్ అసిస్టెంట్, డిగ్రీ విద్యార్హత ఉన్నవారికి జూనియర్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్ పోస్టులలో నియామకానికి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 61 సంవత్సరాల వయస్సు పైబడినవారికి కారుణ్య నియామకాలకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.రాష్ట్రంలో 2014 వరకు 6000 రూపాయల వేతనం పొందిన 20500 మంది విఆర్ఏలకు తెలంగాణ ఆవిర్భావం అనంతరం 11500 లను ఇవ్వడం జరిగిందని, ఇకపై పీఆర్సి ప్రకారం వేతనాలు పొందుతారని తెలిపారు. ఇతర జిల్లాకు కేటాయించిన వారు మొదటగా అక్కడకు వెళ్లి జాయిన్ కావాలని, ఆ తరువాత వారిని ఇదే జిల్లాకు తెప్పించుకునేలా కృషిచేస్తానని కలెక్టర్ తెలిపారు. గతంలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసి అంకిత భావంతో పనిచేసిన విఆర్ఏలు అదే తరహాలో కేటాయించిన శాఖలలో విధులు నిర్వహించాలని కోరారు. గ్రంధాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మాట్లాడుతూ వీఆర్ఏలు మండల స్థాయిలో గ్రామాలలో విధులు నిర్వహిస్తూ గ్రామాల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉన్న ఉద్యోగులు వీఆర్ఏలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవే దిశలో విఆర్ఎల సేవలు పూర్తిస్థాయిలో ఉంటాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి ప్రభుత్వ పర్మినెంట్ ఉద్యోగస్తులుగా ఈ అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం మీకు ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మీ వంతు బాధ్యత నిర్వహించాలని అన్నారు. మీ విధుల పట్ల ఎలాంటి తప్పులకు తావు లేకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు.అనంతరం వివిధ శాఖల్లో నియమితులైన విఆర్ఏ లకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయితి కార్యదర్శులుగా 4 సంవత్సరాల సర్వీసు కాలం పూర్తిచేసుకున్న 67 క్రమబద్ధీకరణ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకన్న, గ్రంధాలయ చైర్మన్ గోవింద నాయక్, డిఆర్డిఓ నాగ పద్మజా, జెడ్పీ సీఈవో ప్రసూన రాణీ, ఎంపిపి గండ్ర కోట శ్రీదేవీ, కలెక్టరేట్ ఇంఛార్జి ఏ ఓ ప్రసాద్, సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్స్, మినీ టీచర్స్, హెల్పర్స్‌ను, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సిపిఐ, ఏఐటియుసి డిమాండ్

నవతెలంగాణ-ములుగు



అంగన్వాడి టీచర్స్, మినీ టీచర్స్, హెల్పర్స్ ను, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగముగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ , ఏఐటియుసి అధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ,అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, యూనియన్ రాష్ట్ర నాయకురాలు కృష్ణకుమారి,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మీనా కుమారి, పార్వతిలు మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్, డిపార్ట్మెంట్లో పనిచేస్తూ అనేక రకాల డ్యూటీలను బిఎల్వోలుగా, 14, రకాల రికార్డ్ లను ఆన్లైన్ సేవలతో అనేక రకాల సేవలు చేస్తూ కేవలం రూపాయలు 13500 టీచర్స్ కి, మినీ టీచర్స్ కి, ఆయాలకు 7800 ఇస్తూ, అందులో సగం నిర్వాహన ఖర్చులకే పోతున్నాయని అలా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే లక్ష్యంతో అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు.అందుకే అంగన్వాడీ టీచర్స్ ,అండ్ హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని ,విద్యార్థులను బట్టి, ఐసిడిఎస్తో పాటు, ఇతర ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు కల్పించాలని అన్నారు. గ్రేడ్-2,సూపర్వైజర్ పరీక్షలకు వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని ,సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు, వేతనాలు, అందించాలని ,గ్రాట్యూటీ ఇచ్చి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూపాయలు 10 లక్షలు ఇవ్వాలని ,మరణించిన టీచర్లకు, హెల్పర్లకు రూపాయలు 10 లక్షల బీమా కల్పించి,ధహన సంస్కారాలకు రూపాయలు రూపాయలు 30 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్స్ గా మార్చాలని , అంగన్వాడీ అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, స్టేషనరీ, అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రద్దు చేసిన టిఎ,-డి,ఎ,లు, 2016 సంవత్సరం నుండి చెల్లించాలని డిమాండ్ చేశారు. సెంటర్స్ లలో బలోపేతం చేసేందుకు, సున్నా నుండి, ఐదు సంవత్సరాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు ,ఫైవ్ జి స్పీడ్ తో కూడిన సెల్ ఫోన్లు అందించాలని ,ఇంటర్నెట్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు.కొలతలతో సంబంధం లేకుండా, సెంటర్ అద్దెలు చెల్లించాలని అన్నారు. టీచర్స్ మరియు ఆయాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, కనీస వేతన చట్టం ప్రకారం రూపాయలు 26 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఇంకా అనేక సమస్యలు పరిష్కరించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని, అంగన్వాడీ టీచర్లను ఆయాలను కోరారు.అందులో భాగంగా ఈనెల 17 ,18 తేదీలలో 36 గంటల నిరాహార దీక్షలు జరుగుతుందని అన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే సమరశీల ఉద్యమాలకు సైతం వెనుకాడమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,ఏఐటియుసి నాయకులు జక్కుల అయిలయ్య, శ్యాంసుందర్, అంగన్వాడీ టీచర్లు, మినీ టీచర్స్, ఆయాలు, క్రిష్ణ కుమారి, మీనాకుమారి, పార్వతి,సమ్మక్క,అరుణ,రోజా రాణి, రాజేశ్వరి, శారధ,దీప, చెన్నమ్మ,దేవమణి సుజాత,ఏ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఆర్ఎఫ్ సేవలు అభినందనీయం : కలెక్టర్ ఇలా త్రిపాటి



నవతెలంగాణ-ములుగు

జిల్లాలో గత నెలలో వచ్చిన వరదలతో అంతలాకుతులమైన లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను ఎన్డిఆర్ఎఫ్ బృందాలు విజయవంతమైన రెస్క్యూ ఆపరేషన్ చేశాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అభినందించారు.గురువారం కలెక్టరేట్ లో సహాయక చర్యల అనంతరం ఈ,10వ బిఎన్ లో కమాండింగ్ అధికారి కార్యాలయ పర్దీప్ కుమార్ ఐఎన్ఎస్పి,జిడి పింటు నంది ఐఎన్ఎస్పి,జిడి నేతృత్వంలోని ఎన్డిఆర్ ఎఫ్ (23) సభ్యులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ గౌస్ ఆలం , జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి లతో కలసి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం నకు మెమొ%శీ%టు, శాలవులతో సత్కరించి వారి సేవాలని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జులై 19 చర్యలకు సిద్ధమై వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడే దిశలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను పిలిపించుకోవడం జరిగిందని వారి సహాయంతో వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడుకోవడం జరిగిందని వారన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు వారిని కాపాడడమే కాకుండా వారికి నిత్యవసర సరుకులు కూడా సరఫరా చేయడం వరదల్లో చిక్కుకున్న వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఈ వర్షాకాలం జిల్లాలో తీవ్రమైన ప్రజా, వ్యవసాయ నష్టం మిగిల్చిందని చెప్పుకోవచ్చు ఏ సంవత్సరం లేని విధంగా ఈసారి అర్ధరాత్రి సమయంలో భారీ వర్షం వలన చెరువులు కుంటలు భారీగా నిండి తెగిపోవడం వలన ప్రాణనష్టం జరిగిందని అన్నారు. ముందస్తు చర్య నిమిత్తం జిల్లా యంత్రాంగం లోతట్టు ప్రజలను కాపాడే చర్యలు చేపట్టినప్పటికీ కూడా ఈ ప్రమాదాలు జరిగాయని ఆమె అన్నారు. మేడారంలో సెల్ఫోన్ సిగ్నల్స్ ఉండడం వలన కొంతమందిని వరదలో చిక్కుకున్న వారిని కాపాడుకోవడం జరిగిందని వారన్నారు. ఈ ప్రమాదాల నుంచి ఎన్డీఆర్ బృందాలు జిల్లా పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ వివిధ శాఖల సహాయ సహకారాలతో మన జిల్లా ప్రజలను కాపాడుకోవడం జరిగిందని ఎన్డీఆర్ బృందాలు సహాయక చర్యల్లో ఎటువంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించారని ఆమె అన్నారు.ఈ సంధర్భంగా పర్దీప్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లోని ఎలిసెట్టిపల్లి, ముత్యం ధారా మేడారం, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలు నీటిమయం అయినందున పలువురు చెట్లు, భవనాలు, రేకుల షెడ్లను ఆసరాగా చేసుకుని ఉన్నవారిని, జిల్లా కలెక్టర్ సూచన మేరకు మేము రంగంలోకి దిగి రక్షణ సేవలను అంధించాం. మేడారంలోని జంపన్న వాగు వద్ద హై పవర్ బోర్డులలో ఎన్డీఆర్ఎఫ్ బలగాలు వెళ్లి చాలా మందిని రక్షించామని, ముత్యం దార పర్యాటకులను రక్షించామనీ, ఎలిశెట్టిపల్లిలో గర్భిణీలు బాలింతలు చిన్నారులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించామని, అంతేకాకుండా ముంపు తట్టు ప్రాంతాలలోని ప్రజలకు వారి ఆకలిని తీర్చడానికి వచ్చిన హారాన్ని సైతం పడవలో తీసుకెళ్లి అందజేశారు. కొండయిలో మృతి చెందిన ఎనిమిది మంది మృతి దేహాలతో పాటు కుటుంబ సభ్యులను వాగు దాటించమని అన్నారు. మేడారంలో 18 మంది చెట్టుపై ఉండగా వారిని రక్షించి ఒడ్డుకు చేర్చాం అలాగే కుండాయిలో వరదలతో ఇబ్బందులు పడుతున్న వారిని సురక్షితంగా దొడ్లకు చేర్చాము వాగులు వరదల ఉధృతి ఎక్కువగా ఉంది అయినప్పటికీ సేవలను అందించాం. మా విధులలో మా ప్రాణాలకన్న ప్రజల ప్రాణాలే మాకు ముఖ్యం అని అన్నారు. ఈ సమావేశంలో గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఓ ఎస్ డి అశోక్ కుమార్, కలెక్టరేట్ ఇంచార్జీ ఏ ఓ ప్రసాద్, ఎన్డిఆర్ఎఫ్ (23) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ మరియు వీరపనేని డాంగే సహకారంతో వరద బాధితులకు ఒక్కో కుటుంబానికి వెయ్యి రూపాయల విలువ చేసే వస్తువులను సహాయంగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఈ రోజుకు ములుగు జిల్లాలో ప్రాజెక్టునారులోని 13 కుటుంబాలకు మాత్రమే 25 వేల రూపాయలు ఇచ్చినారని ఎక్కడ కూడా ఏ గ్రామంలో కూడా అధికారులు సర్వే చేయలేదని ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. జిల్లాలో వరదలు బీభత్సం సృష్టించితే స్వచ్ఛంద సంస్థలు సహాయ కార్యక్రమాలు తప్ప ప్రభుత్వం నుంచి తక్షణ సాయం కింద పది కిలోల బియ్యం ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఇదేనా వరద సహాయమని ప్రశ్నించారు .ప్రభుత్వ వెంటనే జిల్లాలో పూర్తిగా దెబ్బతిన్న 550 కుటుంబాలకు డబుల్ బెడ్ రూములు నిర్మించాలని పాక్షిక దెబ్బతిన్న ఇండ్లకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రాజెక్టునగర్‌లో భవిష్యత్తులో ఇల్లు నిర్మించుకున్న రక్షణలేదని ఆ గ్రామస్తులు అందరు కూడా సురక్షితమైన ప్రాంతానికి తరలించే చర్యలు చేపట్టాలన్నారు . దాదాపు 3000 ఎకరలు దెబ్బతింటే వేలాది మోటర్లు కొట్టుకపోయిన ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి సహాయం ప్రకటించలేదని ఎప్పుడు ప్రకటిస్తారని అన్నారు. ఈ సంవత్సరం నార్లు లేక వేసినట్లు ఎండిపోయి వేలాది మోటార్లు కొట్టుకుపోయి కరెంటులేక ఈ సంవత్సరం పంట కోల్పోయి నరని వారందరినీ కూడా ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు .ఎకరాకు 50వేలరూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారులిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సనప సమ్మయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి పొదిల్ల చిట్టిబాబు గొంది రాజేష్ మండల్ నాయకులు అంబాల మురళి అంబాల పోషాలు కొట్టెం కృష్ణారావు బి సంజీవ పిట్టల అరుణ్ జిమ్మ జ్యోతి అచ్చమ్మ బత్తుల స్వరూప శ్రావణ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని తొలగించాలి

బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్ డిమాండ్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం, జవహర్ నగర్ గ్రామంలోని కేజీబీవీ లో సోమవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి నప్పుడు విధులు నిర్వర్తించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిని వెంటనే తొలగించాలని కోరుతూ బీఎస్పి జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి జీ. పాణి కి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద తల్లిదండ్రులు లేనటువంటి, ఆడపిల్లలు చదివే కేజీబీవీ జవహర్ నగర్ పాఠశాలలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల, షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో మంటలు చెలరేగినాయనీ, ఆ సమయంలో 40 మంది విద్యార్థినీలు ఆ భవనంలోనే నిద్రిస్తున్నారని, దాదాపు 200 పైగా విద్యార్థినిలు ఇండ్లకు వెళ్లారని, లేని యెడల పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉండేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాదం జరిగిన సమయంలో పాఠశాల ఎస్ఓ గారు కానీ, రాత్రి డ్యూటీ నిర్వర్తించే ఉపాధ్యాయురాలు కానీ మరియు నైట్ వాచ్ మెన్ గానీ లేనందువల్ల, పాఠశాలకు సమీప దూరంలో ఉన్న టోల్ గేటు వద్ద పనిచేసే యువకులు వచ్చి కాపాడిన సంఘటన విధితమే అని గుర్తు చేశారు. ఒకవేళ ఆ సమయంలో ఆ యువకులు రానట్లయితే, పేద, తల్లిదండ్రులు లేనటువంటి, ఆడపిల్లలు విద్యుత్ ప్రమాదానికి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉండేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇందుకు పాఠశాల సిబ్బంది యొక్క నిర్లక్ష్య వైఖరి ప్రధాన కారణం కావున, వారిని వెంటనే, విధుల నుండి తొలగించాలని కోరారు. ప్రమాదం జరిగి నేటికి 3 రోజులు గడుస్తున్నా, పేద విద్యార్థుల పట్ల ఎందుకు ఈ నిర్లక్ష్యం అని ప్రశ్నించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని యెడల పేద విద్యార్థుల పక్షాన బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ), ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, స్టాలిన్, సతీశ్, ప్రణయ్ లు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.20 లక్షల సరుకుల పంపిణీ

ఔదార్యం చాటుకున్న విద్యుత్ ఉద్యోగులు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని కొండాయి గ్రామంలో వరద బీభత్సానికి అతలాకుతలమై ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వరద బాధితులకు రాష్ట్రవిద్యుత్ కార్మిక సంఘం 20 లక్షల రూపాయల విలువగల నిత్యవసర సరుకులు, కుటుంబానికి కావలసిన సామాగ్రిని అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. కొండాయిలో171 కుటుంబాలకు, మల్యాలలోని 42 కుటుంబాలు, దొడ్లలలోని 19 కుటుంబాలకు తెలం గాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూ.20లక్షలు విలువచేసే 26 రకాల నిత్యావసర సరుకులను గురువారం బాదితులకు అందజేశారు. ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వరద బాదితులకు నిత్యావసర కిట్లనుపంపిణీ చేశారు. వరదల్లో నష్టపోయిన బాదితులకు అండగా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ఇలా ప్రతి ఒక్కరు అండగానిలబడి వారికి తోచిన సాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నార న్నారు. అనంతరం విద్యుత్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్ మాట్లాడుతూ మా సంఘంలోని ఉద్యోగలంతా కలిసి వదర బాదితులకు కావాల్సిన దుస్తులు, నిత్యావసర వస్తువులు ఇచ్చామన్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్, జీసీసీ డైరెక్టర్ పుల్సం పురుషోత్తం, విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్‌లు బాదితులకు పంపిణిచేశారు. ట్రాన్స్‌కో అధ్యక్షుడు మాడా దేవేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వేణుగోపాల్, రవి, బండారి ప్రభాకర్, రాజగోపాల్, హరిప్రసాద్, అక్రమొద్దీన్, కిరణ్, అక్బర్, వెంకన్న, నరేందర్, రమేష్, వెంకట్, నగేష్, రవీందర్, మహేందర్‌రెడ్డి, పెసా మోబిలైజర్ రాకేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ మహాధర్నాను విజయవంతం చేయాలి

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తాడ్వాయి

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యా యుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టినఈ నెల 12న జిల్లాలో నిర్వహించే ర్యాలీ లు, మహా ధర్నాను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుతారి పాపారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి పోస్టర్ విష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యా యుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దుతో పాటు ఇతర ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు నియామకాలు చేపట్టాలన్నారు. పి ఆర్ సి కమిటీ వేయాలని కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. జులై 1 నుంచి ఐ.ఆర్ ప్రకటించాలని, పండిట్ పి ఈ టి లను అప్ గ్రేట్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నరేష్, రవీందర్, సర్కార్ యాదగిరి, రాకేష్, స్వామి, భూక్య బాబురావు, సాంబయ్య పుల్లయ్య, బుర్ర రజిత, వెంకటలక్ష్మి, కవిత, సునావత్, బేగం తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్ గంగాధర్ ఆరోగ్యానికి ర55 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

అధిక రక్తపోటుతో ఆసుపత్రిలో చేరి వైద్యం పొందుతున్న ఫార్మసిస్ట్ గంగాధర్ ఆరోగ్యానికి వైద్య సిబ్బంది 55వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. గురువారం మండల కేంద్రంలో ఫార్మసిస్ట్ వినోద్ మాట్లాడుతూ కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా విధులు నిర్వర్తిస్తున్న గంగాధర్ అధిక రక్తపోటుతో ఆసుపత్రిలో చేరడం జరిగిందన్నారు. గంగాధర్ ఆరోగ్య పరిస్థితిని జిల్లా వైద్య అధికారి డాక్టర్ అప్పయ్య దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి గంగాధర్ పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. మన ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లలో ఉన్న ఉద్యోగులు కూడా స్పందించి వారికి తోచిన రీతిలో ఆర్థిక సహాయం అందించారు. మొత్తం 55 వేలు జమకాగా గంగాధర్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. ఆర్థిక సహాయం అందించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

యాసం రవికుమార్‌ను సన్మానం చేసిన వాకర్స్

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రానికి చెందిన యాసం రవికుమార్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమకమైన సందర్భంగా సుభాష్ చంద్ర బోస్ వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం యాసం రవికుమార్ ను పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు,దాదా రాంబాబు, కార్యదర్శి కొనుపుల సంపత్, వాకర్స్,సామ్రాజ్ రాకేష్, చుంచు రవి,అనిశెట్టి అశోక్, ముల్కల శ్రీనివాస్,పిన్నిగాని ఆత్మ రావ్,పిన్నిగాని శ్రీనివాస్, ఇంజపూరివెంకట్, నూనెటి శ్యామ్, మందల సతీష్, వాసం నారాయణ, గండ్రోత్ మహేందర్,వాకర్సు తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



రౌడీషీటర్లు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని, సమాజంలో గౌరవంగా బతకాలని పరకాల రూరల్ సీఐ మల్లేష్ అన్నారు. శాయంపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం రౌడీషీటర్లకు సీఐ మల్లేష్, ఎస్సై డి. దేవేం దర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గల రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్‌లో భాగంగా వారి నడవడిక మార్చుకోవాలని, సమాజంలో మంచిగా జీవించాలని, ఎటువంటి నేరాలు పాల్గొన కూడదని, సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అదేవిధంగా ఏదైనా నేరాల్లో పాల్గొనట్లయితే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు.

రాజకీయ యుద్ధభేరికి పద్మశాలీలు తరలి రావాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

రాజకీయంగా, సామాజికంగా పద్మశాలీలు అభివద్ధి చెందడం కోసం ఈనెల 13 న కోరుట్లలో జరిగే పద్మశాలి ఆత్మగౌరవ యుద్ధ బేరి సభకు పద్మశాలీలు తరలిరావాలని ఆత్మకూరు మండల అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం మండలంలో పద్మశాలి భవనంలో చలో కోరుట్ల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ సామాజిక పాలకవర్గాలు పద్మశాలీలను అనాదిగా అనగదొకుతున్నారని నేడు పద్మశాలి లో ఎంతోమంది విద్యావంతులు ఉన్నారని ఇక నుండి రాజకీయంగా ఎదగడానికి అన్ని హంగులతో యువత ముందుకు వస్తున్నారని దీన్ని అన్ని రాజకీయ పార్టీలు గమనించాలని సూచించారు. వడ్డేపల్లి వేణుగోపాల్, వేముల నవీన్, ఇరసడ్ల సదానందం, వి సదానందం, కందకట్ల రాము, వడ్డేపల్లి ప్రసాద్, చిమ్మని దేవరాజ్ చిమ్మని బిక్షపతి హల్వాల రవి, శివ, చిమ్మరి రమేష్, బూర పాణి,బిట్ల శ్రీను,దూడం రమేష్, మార్త కేదారితదితరులు పాల్గొన్నారు.

సీఐని సన్మానించిన సర్పంచ్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట సర్కిల్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మల్లేష్ ను గురువారం స్థానిక సర్పంచ్ కందకట్ల రవి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి, కో ఆప్షన్ సభ్యులు సాధిక్, చేనేత సొసైటీ డైరెక్టర్ దిడ్డి ప్రభాకర్ పూజారి వినుకొండ రాజ్ కుమార్, నాయకులు చింతల వెంకట్రాం నరసయ్య పాల్గొన్నారు.

చేనేతను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-శాయంపేట

చేనేత రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య ప్రభుత్వాలను విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడిచిన 10 ఏళ్లలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా ముడిసరుకులపై జీఎస్టి పనులు విధిస్తూ చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. చేనేత వస్త్రాల తయారీకి ముడి సరుకునుండి రంగుల అద్దకం, అచ్చులు అతకడం, కండెలు చుట్టడం, భీములు పోయడం, మగ్గాలను సరిచేసి డిజైన్ చేస్తేనే వస్త్రాలు తయారవుతాయని తెలిపారు. కొన్ని మగ్గాలకు జియో టాగింగ్ చేయనందున ప్రభుత్వ పథకాలు దరి చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలలో జనాభా ప్రకారం చేనేత పై జీఎస్టి ఎత్తివేయాలని, రద్దు చేసిన పథకాలను పునరుద్ధరించాలని, అర్హులైన చేనేతలకు ప్రభుత్వ పథకాలు అందేటట్టు చర్యలు తీసుకొని పద్మశాలి బంధు, క్యాష్ క్రెడిట్, రుణమాఫీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తట్ల రమేష్, ఆడెపు అశోక్ పాల్గొన్నారు.

సార్వత్రిక విద్య ఓపెన్ స్కూల్ డ్రాపౌట్స్‌కి వరం లాంటిది

ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెండ్లి ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని డ్రాపౌట్స్ కి వరం లాంటిదని ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెండ్లి ఉపేందర్ రెడ్డి అన్నారు, ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా బాలసముద్రం కంచరకుంట లో ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ రావు తో కలిసి గురువారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది కి ఓపెన్ స్కూల్ అడ్మిషన్ లపై అవగాహన కల్పించారు.ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ శంకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే దక్పధంతో మధ్యలో చదువు మానివేసిన వారందరు, వారి యొక్క విద్యార్హతలు పెంపోదించుకొనుటకు,సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు,వివిధ వత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు, ఓపెన్ టెన్త్,ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు .ప్రవేశాలకు ఆగస్టు 31 చివరి తేది అని, దూర విద్యా విధానంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఓపెన్ పదవ తరగతి మరియు ఇంటర్ కోర్సు లను, డ్రాపౌట్ విద్యార్థులు అందరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదరికం నిర్మూలన సంస్థ వాలంటీర్ లు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మళ్ళారెడ్డి స్వప్న, స్వర్ణ, రజిత, శోభావరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు, అవినాష్, డేంగు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



దేశ ఆదర్శప్రాయుడు ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-పరకాల

దేశ ఆదర్శప్రాయుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల, ఆయా గ్రామాల నిరుపేద సామాజిక వర్గ బీసీలకు బిసి బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ శేషు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న కులవత్తులకు నేనున్నానంటూ భరోసాగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బంధ్ పేరిట ఒక్క కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం సంతోషదాయకమని అన్నారు .లబ్ది పొందిన కుల వత్తుల వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నాడు గ్రామాలను వదిలేసి ఎక్కడో పట్టణంలో బ్రతుకుదమని వెళ్లినవారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న అభివద్ధిని చూసి గ్రామాల్లోనే స్వచ్ఛమైన ప్రకతి ఉంటుందని దాంతోనే మళ్లీ వ్యవసాయ రంగం పురోభివద్ధి చెందుతుందని తిరిగి పల్లెలకే వలస పడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలను ఎవరు నమ్మవద్దని, తెలంగాణ రాష్ట్రం రైతు ప్రభుత్వం అని రైతులను ఎల్లవేళలా ఆదుకునే దిశలో అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. అనంతరం బీసీ బందు ద్వారా లబ్ధి పొందిన నియోజకవర్గంలోని 300 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పట్టణ ప్రజా ప్రతినిధులు, అధికారులు ,నాయకులు ,కార్యకర్తలు తదితరులు ల్గొన్నారు.

పీరియడ్ ప్లాన్‌తో బోధన చేయాలి

మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్ టి.రమేష్

నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు ఉన్నత పా ఠశాల నందు జరుగుతు న్న తొలిమెట్టు ఆంగ్లం శిక్షణ ముగింపు కార్యక్రమం ను ఉద్దేశించి కోర్సు డైరెక్టర్ ఎఫ్ఎల్ఎన్ మండల నోడ ల్ ఆఫీసర్ డాక్టర్ టి.రమే ష్ మాట్లాడుతూ ఈ శిక్షణ తో ఉపాధ్యాయులందరూ పీరియడ్ ప్లాన్స్ ఉపయో గించి బోధన చేయడం దానికనుగుణంగా అభ్యాస పుస్తకాలను విద్యార్థులచే పిరియడ్ వారిగా చేయించడం గురించి పూర్తి అవగాహన పొందడం జరిగిందని అంతేకాకుండా విద్యార్థులకు అభ్యాస పుస్తకములు, ఉపాధ్యాయులకు పీరియడ్ ప్లాన్స్ ప్రభుత్వమే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐనవోలు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక శ్రీహర్షుడు,రిసోర్స్ పర్సన్స్ వేణుగోపాల స్వామి, స్వప్న, బాలోజు బ్రహ్మాచారి, సిఆర్పిలు రాజ్ కుమార్, రేవతి, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భోధనాభ్యసన ప్రక్రియ విజయవంతానికి తొలిమెట్టు శిక్షణ

ఎఫ్ఎల్ఎన్ ఎంఎన్ఓ మహేశ్ నాయక్



నవతెలంగాణ-వేలేరు

రాష్ట్ర, జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మండల విద్యావనరుల కేంద్రం వేలేరులో తెలుగు, ఇంగ్లీష్, గణితశాస్త్ర విషయాల్లో 6 రోజుల పాటు ఇచ్చిన తొలిమెట్టు శిక్షణ గురువారం ముగిసింది. పాఠశాలల్లో భోధనాభ్యసన ప్రక్రియ విజయవం తానికి తొలిమెట్టు ఉపయోగపడుతుందని మండల విద్యాశాఖ ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి మహేష్ నాయక్ , జెడ్పిహెచెస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్ ఎం నాగకుమారి తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్ నాయక్, నాగకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తొలిమెట్టు శిక్షణను ఉపయోగించి విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాల పెంపుదలకు కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమానికి రిసోర్సు పర్సన్లుగా సబ్జెక్ట్‌కి ఇద్దరు మొత్తం ఆరుగురు ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎస్ సుజాత, మొయినోద్దీన్, మూల రాధిక, వెంకటేశ్వర్లు, నాగజ్యోతిలు వ్యవహరించారు. కార్యక్రమంలో సీఆర్పీలు మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేష్, మండలంలోని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశంలో గిరిజనులకు రక్షణ కరువు

నవతెలంగాణ-పర్వతగిరి

దేశం లో గిరిజనులకు పూర్తిగా రక్షణ కరువైందని వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు,విశ్రాంత ఐ పి ఎస్ అధికారి కె నాగరాజు అన్నారు. పర్వతగిరి మండలం లోని గడ్డపార గిరిజన తండాలో గురువారం గిరిజన దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుల తో కలిసి తండా నిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులకు దేశంలో రాష్ట్రంలో రక్షణ కరువైందని నేటి వరకు పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎలాంటి న్యాయం జరగలేదని కనీసం వారి భూ సమస్యలు కూడా పరిష్కరించలేదని అన్నారు. ఉపాధి అవకాశాలు కూడా కల్పించకపోవడం బాధాకరమని కె ఆర్ నాగరాజు ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో రాష్ట్రంలో మతవిద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ నియంత పరిపాలనలు చేస్తున్నారని ఆదివాసి గిరిజనులకు, దళితులకు, బడుగు బలహీన వర్గాలు, పేదలకు అన్ని విధాల అన్యాయం చేశారని కనీసం కూడు, గూడు కల్పించలేని ఈ ప్రభుత్వాలు కేవలం ప్రచారాలకే పరిమితమయ్యాయని మాటల గ్యారడితో సోషల్ మీడియా ద్వారా అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించుటకు చూస్తున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తొందర్లోనే ఈ ప్రజలు ఎండగడతారని అన్నారు.దేశ సమైక్యత కోసం భారత్ జోడోయాత్ర చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజలను ఏకం చేస్తూ పాదయాత్ర చేస్తే ఈ ప్రభుత్వాలు వణికిపోతూ వ్యక్తిగతంగా దిగజారుడు కార్యక్రమాలకు పాల్పడుతూ మానసిక ఒత్తిడి లకు గురి చేస్తున్నారని ప్రజలు గమనించారని తొందరలోనే ఈ ప్రభుత్వాలను దించేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ గారు,వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్,వర్దన్నపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్,వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రబోయిన సాంబరాజుయాదవ్, ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడు దేవరాజు, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు నీరటి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు అండగా నిలవాలి : ఈస్ట్‌జోన్ డీసీపీ



నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పరకాల రూరల్ సీఐ మల్లేష్ ఎస్సై రాజేందర్ స్వాగతం పలికి మొక్కను అందించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో డిసిపి సిబ్బందితో కలిసి మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమై కేసుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు డిసిపి రవీందర్ మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులతో మంచిగా ప్రవర్తించాలని శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. కేసుల విచారణలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రహదారి నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్సై రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

శాయంపేట : పోలీస్‌స్టేషన్‌ని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పి. రవీందర్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లో వున్న సన్నిహిత రిసెప్షన్, బెల్ఆఫ్ఆర్మ్స్, రికార్డ్స్ రూమ్, కోర్ట్ రూమ్, స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.పోలీస్ సిబ్బందికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసులు అండగా ఉండి న్యాయం చేయాలని సూచించారు. సీసీకెమెరాలతో నేరాలను నియంత్రిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తిని కలగజేయడం

నవతెలంగాణ-మట్టెవాడ

ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "మేరీ మాటి మేరా దేశ్ " విరోంకా వందన్ కార్యక్రమాన్ని కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశన్ని నిర్వహకులు తెలియచేస్తూ విద్యార్థుల్లో దేశభక్తి ,సామాజిక స్పృహ , భారత దేశ స్వతంత్రం కోసం పోరాడిన వీరులను స్మరించుకోవడం దీని ద్వారా విద్యార్థులను దేశ సేవ కోసం పునరంకితం చేయాలని, రాబోయే 25 సంవత్సరాలలో 20 47 లో ప్రపంచంలో అగ్రరాజ్యంగా ఉండాలని, దీనికోసం విద్యార్థులను, యువతను మాన సి కంగా శారీరికంగా సన్నద్ధం చేయాలని ఇందులో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ, పర్యావరణ పరిరక్షణ పరిరక్షణలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ బుజేందర్ రెడ్డి బరుపాటి గోపి, డాక్టర్ ఎస్ అనిత వాలంటీర్లు అశోక్, ప్రవీణ్, డేవిడ్ సమ్రిన్, ముస్కాన్, సనాతయ తయభ మొదలగు వారు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ

గడువు పొడిగించాలి : సీపీఎం

నవతెలంగాణ-ఐనవోలు



గహలక్ష్మి పథకం చివరి తేదీని నెల 30 వరకు పొడిగించాలని. ఇంటి స్థల రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా గ్రామపంచాయతీలో ఆ కుటుంబంలో ఎవరి పేరున స్థలం ఉన్న వారికి ఈ పథకం వర్తింప చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగయ్య ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు గురువారం తో ముగియడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఒక ప్రభుత్వ పథకానికి కేవలం నాలుగు రోజుల వ్యవధిలో దరఖాస్తులు పది లోపు చివరి తేదీ అని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. వైన్స్ షాప్ లో టెండర్లకు 15 నుండి 20 రోజులు టైం ఇస్తున్నారు. కానీ గహలక్ష్మీ పథకం కోసం దరఖాస్తుకు చేసుకోవడానికి నాలుగు రోజులు మాత్రమే టైమ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసంఅని అన్నారు. వైన్స్ టెండర్ల మీద ఉన్న ప్రేమ పేద ప్రజల మీద లేదా? అని ఆయన ప్రశ్నించారు. గహలక్ష్మికి దరఖాస్తు కు జత చేయాల్సినటువంటి ధ్రువపత్రాలైన, నివాస స్థలాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రేషన్ కార్డు, కులము, ఆదాయము సర్టిఫికెట్లు బ్యాంకు ఖాతా బుక్కు కావాలని ప్రభుత్వం నిబంధనలు ప్రకటించింది. కులము ఆదాయము సర్టిఫికెట్లు తీసుకోవాలన్న తహశీల్దార్ కార్యాలయంలో కనీసం పదిరోజులు వ్యవధి పడుతుంది అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇండ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసుకొని వారు అనేకమంది ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధన ప్రకారం రిజిస్ట్రేషన్ కాజాలు లేకుంటే అరువులు కాదా అని ప్రశ్నించారు. ఈదరఖాస్తుకు కావలసిన వివరాలు తహసిల్దార్ కార్యాలయంలో పెట్టకుండా చివరితేదీ 10 తారీకు లోపు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం పై మండిపడ్డారు. వెంటనే దరఖాస్తు తేదీలను ఈనెల 30 వరకు పొడిగించాలని లేకపోతే ఆందోళన చేపడతామని లింగయ్య ప్రభుత్వం హెచ్చరిం చారు. గ్రామ పంచాయతీలో దరఖాస్తుదారుని పేరుతో లేదా ఆ కుటుంబంలో ఎవరి పేరు ఉన్న ఇంటి స్థలం ఉందా లేదా అనే దాన్ని పరిశీలించి వారిని అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ లో దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తు కౌంటర్ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ మండల యూత్ కన్వీనర్‌గా మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామానికి చెందిన కొమ్మిడి మహిపాల్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ కన్వీనర్ గా హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ప్రకటించారు. మండల విస్తతస్థాయి సమావేశంలో నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల యూత్ కన్వీనర్ గా నియమించినందుకు వొడితల సతీష్ కుమార్ కు. కృతజ్ఞతలు తెలిపారు.

గృహలక్ష్మి పథకానికి గడువు పొడిగించాలి

నవతెలంగాణ-కాజీపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గహలక్ష్మీ పథకం గడువు పొడిగించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశా రు. కాజీపేట తాసిల్దార్ కార్యాల యం వద్ద గురువారం ప్రజాసం ఘా ల నాయకులు గృహలక్ష్మి పథకాన్ని ఈనెల చివరి వరకు పొడిగించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూసొంత స్థలం ఉన్న ప్రజలకు ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు గహలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన ప్రభుత్వం కేవలం మూడు రోజులు మాత్రమే గడువు కేటాయించడం సరికాదని, సరైన ధ్రువీకరణ పత్రాలు అందక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియని ఒక మంత్రి అనడం, పదవ తేదీ లోపు దరఖాస్తు చేసుకున్న వారికి మొదటి విడతలో నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వేరువేరుగా మాటలు చెబుతూ ప్రజలను మోసంచేస్తున్నారని, ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, దరఖాస్తు పత్రాలు అందించడం కొరకు ప్రభుత్వ కార్యాలయాలు చెట్టు మహిళలు చంటి పిల్లల తల్లులు పురుషులు వద్దులు పారులు తీరాలని, ప్రజల కొరకు అమలు చేసిన గహ లక్ష్మీ పథకం అర్హులైన పేదలకు అందడం కొరకు దరఖాస్తుగడువును పొడిగించాలని తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించడం జరిగిందని, లేనిపక్షంలో రాబోయే ఎ న్నికల్లో ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ జంపాల రమేష్, సంపత్, మనోహర్, దివ్య, ఉమా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-సంగెం

తమ సుదీర్ఘ సమస్యలకు ఒకేసారి పరిష్కారం చూపిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉండటామని రేషన్ డీలర్లు పేర్కొన్నారు.అందుకు కషిచేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి రుణపడి ఉంటామని రేషన్ డీలర్లు పేర్కొ న్నారు. గురువారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో గీసుగొండ,సంగెం మండలాలకు చెందిన రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.తమ సుదీర్ఘ సమస్యలకు ఒకే సారి పరిష్కారం చేసేలా కషి చేసిన ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు. ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను రాష్ట్ర సర్కారు పరిష్కరించడంతో మురిసిపోయారు. క్వింటాల్‌కు ఇస్తున్న కమీషన్‌ను రూ.70 నుంచి రూ.140కి పెంచడం, ప్రతి డీలర్‌కూ రూ.5 లక్షల బీమా కల్పించడం, ఆథరైజేషన్ రెన్యువల్ 2 నుంచి 5 ఏండ్ల వరకు పెంచడం, డీలర్ చనిపోతే అంత్యక్రియలకు ప్రభుత్వం తరపున రూ.10 వేలు ఇవ్వడం, ప్రతి ఎంఎల్ఎల్ పాయింట్ దగ్గర వే బ్రిడ్జిల ఏర్పాటుచేయడం, కుటుంబానికి రూ.5 లక్షల వరకు దవాఖాన ఖర్చుల కోసం హెల్త్‌కార్డులు జారీచేయడం వంటి నిర్ణయాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు హేమలత వీరేశం, దుడ్డె వెంకటేశ్వర్లు, రవీందర్, సమ్మయ్య, కవిత, రవీందర్, రమేష్, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన జన్ను సాంబయ్య 55 ఈనెల ఆరవ తేదీన గ్రామానికి చెందిన మల్లాడి తిరుపతి రెడ్డి అనే రైతుకు కూలి పనుల కోసం వెళ్ళాడు. తిరుపతిరెడ్డికి చెందిన ఎడ్ల బండిలో ఎరువుల బస్తాలను వేసుకొని పొలం వద్దకు వెళుతుండగా గ్రామ శివారులో ఒక్కసారిగా ఎడ్లు బెదరగా బండి కుదుపులకు బండి పైనుండి కింద పడగా అతని పైనుండి చక్రాలు వెళ్లడంతో పాటు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మతి చెందాడు. సాంబయ్య కుమారుడు అమరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు .

భారీ బహిరంగ సభకు ఆహ్వానించిన మొలుగూరి

నవతెలంగాణ-నడికూడ

నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ఈనెల 19 శనివారం సాయంత్రం పరకాల పట్టణంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యల రావాలని కోరారు. భారీ బహిరంగ సభలో పార్టీలో చేరవలసిందిగా మర్యాదపూర్వకంగా రాయపర్తి గ్రామానికి చెందిన మల్లకపేట హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ చేనుమల్ల సాంభారెడ్డి, ఎస్సారెస్పీ కెనాల్ మాజీ చైర్మన్ పర్నెం రవీందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షులు కోరం శ్రీనివాసరెడ్డి గ్రామ ప్రజలను, యువతను పలువురిని ఆహ్వానించిన పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి. ఈ కార్యక్రమంలో దుబాసి వెంకట స్వామి, మూల తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, ,బలబద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట తహశీల్దార్‌గా సుభాషిణి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట తహశీల్దార్‌గా జే.సుభాషిణి గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో తాసిల్దారుగా పనిచేసిన చలమల్ల రాజు ఎన్నికల బదిలీలలో భాగంగా కరీంనగర్‌కు బదిలీపై వెళ్లడంతో, ఆయన స్థానంలో ఐనవోలు తహసిల్దార్ గా పని చేస్తున్న సుభాషిని కలెక్టర్ ఆదేశాల మేరకు శాయంపేట తాసిల్దారుగా బదిలీ చేయడంతో గురువారం ఆమె పదవి బాధ్యతలు చేపట్టారు. ఆమెను డిప్యూటీ తహసిల్దార్ భద్రునాయక్, రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

తహరాపూర్ లో వ్యవసాయ గణన తనిఖీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామంలో 11వ వ్యవసాయ గణన తనిఖీని గురువారం పరకాల డివిజన్ ఉపగణాంక అధికారి టి. శ్రీనివాసులు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వ్యవసాయ గణన ప్రాముఖ్యత గురించి వివరించారు. దేశములో వ్యవసాయ స్థితిగతులు తెలుసుకోవడంతోపాటు, అభివద్ధి ప్రణాళికలు, సామాజిక ఆర్థిక విధాన రూపకల్పన నిమిత్తమై కేంద్ర ప్రభుత్వం ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి ఇట్టి గణన నిర్వహిస్తుందని అన్నారు. మొదటి గణన 1970-71 లో నిర్వహించి ఇప్పటివరకు 2015-16 వరకు (10) గణనలు పూర్తయినాయని, ప్రస్తుతం జరుగుతున్నటువంటి వ్యవసాయ గణన (11) వ గణన అని తెలియచేసారు. దీనికి ఆధార సంవత్సరం 2021-22. ఈ గణన ప్రణాళిక శాఖ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించడం జరుగుతుందని, దీనికి మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగా జమున, మండల ప్రణాళిక, గణాంక అధికారి కుమారస్వామి, మండలము లోనీ అన్ని క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, శివకుమార్, అహ్మద్ రజా, స్టెల్లా, రైతులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ



నవతెలంగాణ-పర్వతగిరి

ఆదివాసీ లకు అండగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుండే అండగా ఉందని,ఇక నుండి కూడా ఎల్లప్పుడూ బాసటగా నిలిచి వుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. పర్వతగిరి మండలం పెద్ద తండా గ్రామంలో గురువారం తండా నిద్ర కార్యక్రమంలో బాగంగా ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదివాసీ గిరిజనులకు మొదటి నుండి అండగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమే గిరిజన హక్కులకై, పోడు పట్టా భూములకై పోరాటం చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల పక్షాన నిలబడి వారి హక్కులు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పక్షాన మీరు నిలబడలని సోనియా గాంధీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది అని తెలిపారు అనంతరం తండా వాసులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, మహిళా అధ్యక్షురాలు సువర్ణ,నాయకులు లచ్చు నాయక్, బానోత్ భాస్కర్,గొడుగు బిక్షపతి, భూక్యా వీరన్న, భూక్యా మోహన్, నునావత్ బేబీచందు, ఫూల్ సింగ్, బిచ్చ, భూక్యా కిషన్, రమేష్, భూక్యా సుఖ్య, వాంకుడోత్ సూర్య, నునావత్ మోహన్,భూక్యా రవి, నునావత్ యాకు, భూక్యా బాలు, భూక్యా మోహన్, నునావత్ రాజేందర్, బుచ్చితదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి 4234 దరఖాస్తులు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం ఉండి, ఇల్లు లేని నిరుపేదలకు గహలక్ష్మి పథకంలో మూడు లక్షలు అందచేస్తామని ప్రకటించడంతో, నిరుపేదలు ఉరుకుల పరుగుల మీద గహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు చేసుకున్నారు. గహలక్ష్మి పథకంపై సోషల్ మీడియాలో జోరుగా ప్రసారం సాగడం, ఈ నెల 10 వరకే చివరి గడువు అని అధికారులు ప్రకటించడంతో ఇల్లు లేని వారు, ఇండ్లు ఉన్నవారు కూడా ఉరుకుల పరుగుల మీద జిరాక్స్ సెంటర్ ల వద్దకు చేరుకొని దరఖాస్తు ఫారం పూరించి, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేశారు. మండలంలో ఎక్కడ చూసినా కూడా గహలక్ష్మి పథకంపై ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఒకేసారిగా వందలాదిగా గహలక్ష్మీ పథకానికి భారీగా దరఖాస్తులు వస్తున్నాడంతో ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాలలో దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లు ఏర్పాటు చేశారు. గురువారం చివరి రోజు కావడంతో ఎంపిడిఓ కార్యాలయంలో ఒకేసారి జనం ఎగబడడంతో అధికారులు పోలీసులకు సమాచారం అందించి పోలీసుల సహకారంతో క్యూ లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 8 నుండి 10 వరకు 3310 దరఖాస్తులు స్వీకరించగా, తహసిల్దార్ కార్యాలయంలో 924 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా గహలక్ష్మీ పథకానికి 4,234 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలుపుతున్నారు. భూపాలపల్లి నియోజకవర్గానికి కేవలం 3 వేల మందికి గహలక్ష్మి పథకం అమలు చేస్తుండగా, శాయంపేట మండలంలో 4234 దరఖాస్తులు రావడం గమనార్హం.

పర్వతగిరిలో గడప గడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ధూప తండా లో కాంగ్రెస్ చేసిన అభివద్ధి ని తెలియజేస్తూ గురువారం గడప గడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,ఐ ఎన్ టి యు సి ప్రధానకార్యదర్శి వర్దరాజేశ్వర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్,నాయకులు గొడుగు బిక్షపతి,ధూప తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరం సోత్ తిరుపతి, పార్టీ ఉపాధ్యక్షుడు సోమోజీ బానోత్, మరియు యూత్ అధ్యక్షులు బానోత్ వెంకన్న, భూక్యా విజయ్ కుమార్, గుగులోతు రాజేందర్, బానోత్ నాగన్న, రాజేందర్, బానోత్ అనిల్, ధరంసోత్ రాజేందర్ మరియు గ్రామ యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉడుతగూడెం పాఠశాలలో రాగిజావ పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

ఉడుత గూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీని గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం రాగానే రాగి జావ ఇవ్వడం వలన వారు ఉత్సాహంగా చదవడంతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటారని ఇది విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచు కాల లింగారావు మాట్లాడుతూ వారానికి మూడు రోజులు మంగళ, గురు, శని వారాలలో విద్యార్థులు ఉదయం రాగానే రాగిజావ అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కొండేటి ప్రణీత, ఆయా బరిగెల రాధిక, ఆశ వర్కర్ మిద్దపాక ఆరోగ్య, తాటికాయల అనిత పాపాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 11 ఆగస్ట్ 2023

బాలికల భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని 13వ వార్డులో 270.00 లక్షల రూపాయలతో నిర్మించనున్న బాలికల వసతి భవన నిర్మాణ పనులకు మరియు 24 వ వార్డు లో 500.00 లక్షల రూపాయలతో నిర్మించనున్న గిరిజన బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు సోమవారం మానుకోటలో రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఎంపి, భారాస జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి మార్నేని వెంకన్న, గుండా రాజశేఖర్, కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, యాళ్ల మురళీధర్ రెడ్డి, కర్పూరపు గోపి, చిదిరాల శరత్, భారాస నాయకులు, పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి : మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు బకాయిలను వెంటనే విడుదల చేయాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపిఆర్సి కమిటీ వేసి, ఐఆర్ విడదల చేయాలని,కోర్టు లో వున్న స్టే ఎత్తివేయగానే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టడం కోసం పి ఆర్ టి యు కషి చేస్తునదని అన్నారు. గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యల కోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని, విద్యార్థుల ఉన్నతి కోసం పాటు పడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు బైకాని వెంకన్న ,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తీగల శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి సరిత, జిల్లా కార్యదర్శి తిరునగరి నిర్మల, మండల అసోసియేట్ అధ్యక్షులు కొట్టే రామానుజన్, మండల మహిళా అధ్యక్షురాలు ముద్దసాని ప్రవీణ, మండల మహిళా కార్యదర్శి మేదరపు శోభారాణి, వెలుగు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్అనుముల లక్ష్మి, ఏకాంబరం పాల్గొన్నారు.

కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం : సీఐటీయూ, ఏఐటీయూసి

నవతెలంగాణ-ములుగు

కార్పోరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం మందబలంతో బరిదెగించి కార్మిక, కర్షక వ్యతిరేక పాలన సాగిస్తున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లి కార్జున రావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఆగస్టు 9,10 తేదీల్లో మహా ధర్నాలు చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం ములుగు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు హాజరై వారు మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల వలన ప్రభుత్వ స్కీం లోని కోటి మంది స్కీం వర్కర్లు ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే పరిస్థితి లేదన్నారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానలను అమలు చేయాలనీ అన్నారు.2023- 24 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు, సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని,ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలపై ఉక్కు పాదం మోపిందని,ప్రశ్నించే గొంతులను నొక్కడం జైల్లో పెట్టడం, పౌరుల ప్రాథమిక హక్కులను పాతరేస్తున్నదన్నారు. ఉపాధి, నిరుద్యోగం, ఆకలి, ధరలు, అసమానతలు పెంచుతూ ఆరోగ్య రక్షణ లాంటి ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారు.గత మూడేళ్లలో 100 మంది కార్పొరేట్ల సంపద 30 లక్షల కోట్లకు పెరిగినదని, కేవలం 10 శాతంగా ఉన్న అత్యంత ధనవంతుల సంపద 70 శాతంగా ఉంటే మిగిలిన 90 శాతం ప్రజల సంపద కేవలం 30 విశాతం మాత్రమే అత్యంత పేదరికంలో ఉన్న 50 శాతం ప్రజల సంపదను కేవలం 6 శాతం మాత్రమే ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్,వివిధ సంఘాల నాయకులు నారాయణ, రామచంద్రు, పోషాలు, ఐలయ్య, శ్యామ్‌సుందర్, మీణ కుమారి, కృష్ణ కుమారి, సమ్మక్క, అరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలను ముంచిన నకిలీ విత్తనాలు

ప్యాకెట్ ధరపై బిల్లులు-అమ్మకం అధిక ధరకు

సోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం పేరూరు, ధర్మారం గ్రామాలలో మిర్చి విత్తనాలు మొలకెత్తక ఆందోళన చెందుతున్న రైతన్నలు. బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీలో విచ్చలవిడిగా పుట్టుకొస్తూ చిన్న సన్న కారు, మధ్య తరగతి రైతులను నిండా ముంచుతున్నాయి. ప్రభుత్వ నిషేధిత విత్తనాలను పేర్లు మార్చి విచ్చలవిడిగా అధిక ధరలకు అమ్ముతు సొమ్ము చేసుకుంటున్నారు.అడ్డుకట్ట వేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ముడుపుల మత్తులో అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెళ్ళువెత్తుతున్నాయి. అధికారుల అండదండలతో డీలర్లు (ఫెర్టీలైజర్ల యాజమాన్యం) మిర్చి విత్తనాలలో కృత్రిమ కొరత సృష్టించి ప్యాకెట్ ధరపై బిల్లులిస్తూ, అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. విత్తన డీలర్లు సృష్టించిన విత్తనాల కొరత వల్ల రైతులు డీలర్లు చెప్పిన ధరకు కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలో మైకో సీడ్స్ 641 బాస్ యూఎస్ 341 అను రెండు రకాల మిర్చి విత్తనాల కంపెనీల డీలర్ల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేసిన రైతులు విత్తనాలు విత్తిన 12 నుండి 15 రోజులైన మొలకత్తక పోవడంతో మండల వ్యాప్తంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్లు షాపుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోని వారి లైసెన్సు రద్దు చేసి రైతులకు వెంటనే నష్ట పరిహారంతో పాటు సకాలంలో పంట విత్తనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. విత్తనాలు కంపెనీ యొక్క సాంకేతిక పరీక్షలు జరుపబడిన విత్తనాలు యోగ్య మైనవి, మొలక, పూత దిగుబడి నాణ్యత కేవలం ప్రకృతి, యాజమాన్య పరిస్థితిలపై ఆధారపడి వుంటాయని నష్టం కలిగితే కంపెనీలకు సంబంధం లేదని రైతులను మోసం చేస్తూ వారి చేత అంగీకారం చేయించుకోని అమ్మకాలు జరపడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. నకిలీ విత్తనాలపై వివరాల కోసం వ్యవసాయ విస్తరణ అధికారిని ఫోన్ లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

పల్లెనిద్రలో గడప గడపకు కాంగ్రెస్ డిక్లరేషన్

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయల రైతు రుణ మాఫీలు, 5 లక్షల రూపాయలు డబుల్ బెడ్ రూములు నిర్మించుకోవడానికి పేదలకు,నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇల్లెందు నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని చిన్న కిష్టాపురం, పెద్ద కిష్టాపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వరంగల్ రైతు డిక్లరేషన్‌ను పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా ఇంటింటికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో గిరిజనులకు రిజర్వేషన్లు,పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించిందని, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, రుణా మాఫీలు, ఉచిత కరెంటు,ఇందిరమ్మ ఇండ్లు, 104,108 అంబులెన్స్ సౌకర్యం తదితర సంక్షేమ పథకాలను అమలు చేసిందని చెప్పారు.పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన హమి,రెండు పడకల గదుల నిర్మాణం, ఇంటి కోక ఉద్యోగం, ఉచిత ఎరువులు హమి ఏమైందని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సియం కేసీఆర్ ఎన్నికలకు ముందు ఎన్ని తాయిలాలు ప్రకటించిన రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, హనుమంతు, రాహుల్, రామారావు, వీరు, భావ్ సింగ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

విద్యార్థి సంఘాల నాయకులపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-గార్ల

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రసమితి ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్లిన విద్యార్థి సంఘం నాయకులపై దాడి హేయమైన చర్య అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ గురువారం ఒక ప్రకటనలో ఖండించారు.ఇటీవల కాలంలో విద్యార్థి సంఘాలు, మీడియా విద్యాలయాల్లోకి రావద్దంటూ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులరు ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ సెక్రటేరియట్ ముట్టడి తలపెట్టిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, రాష్ట్ర నాయకులపై అసభ్య పదజాలంతో ,పిడుగుద్దులతో విద్యార్థి సంఘం నాయకులపై దాడి చేయడం సిగ్గుచేటని ఈ దాడికి పాల్పడిన డీసీపీ వెంకటేశ్వరరావును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో పాల్గొన్న గూడూరు ఆదివాసి ఉద్యోగులు

నవతెలంగాణ-గూడూరు

ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గోవాలో జరిగిన సెమినార్లో గూడూరు మండల కేంద్రానికి చెందిన ఆదివాసి ఉద్యోగులు పాల్గొన్నారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీధరన్ పిల్లే, మరియు స్పోర్ట్స్ , ఆర్ట్ కల్చర్ మినిస్టర్ గోవింద్ గౌడే, స్పీకర్ రమేష్ తాడ్వాకర్, సెంట్రల్ ప్రెసిడెంట్ మధుకర్ ఊకె, ప్రధానకార్యదర్శి విజయ్ కొకడే, వివిధ ఆదివాసి ఉద్యోగ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ప్రపంచ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుండి విచ్చేసినటువంటి ఆదివాసి ఉద్యోగుల్లో ఆదివాసి సమాజం కోసం, అభివృద్ధి కోసం పనిచేసిన వారిని గుర్తించి వారిని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు నుండి ఆదివాసీ ఉద్యోగులు ఐలబోయిన వీరయ్య, ముయబోయిన వెంకన్న, రేగా పాపారావు, బత్తుల శ్రీనివాస్, పెనుక ప్రభాకర్, ఊకె లక్ష్మయ్యలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీని వంద ఫీట్లలో బొంద పెట్టడం ఖాయం

రాష్ట్రానికి బఫూన్లు కేసీఆర్, కేటీఆర్ - కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



జాతీయ స్థాయి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నీ తండ్రి కేసీఆర్ లా ప్రజల్ని భ్రమ పరిచే మాటలు మాట్లాడొద్దని, ప్రజల పక్షాన నిలబడిన కాంగ్రెస్ పార్టీ కోసం, కేసీఆర్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో 100 ఫీట్ల లోతులో బొందతీసి పాతి పెట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు. నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ తమ పార్టీపై మాట్లాడేప్పుడు ఆలోచించి మాట్లాడాలని, తెలంగాణ యాస పేరిట ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం సరైందికాదని, తీరు మార్చుకోకపోతే జాతీయ స్థాయి నుంచి గ్రామ స్థాయి కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని బుద్ధి చెపుతారని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెసని, నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆత్మ బలిదానాలిచ్చి మొదలు సోనియమ్మ, రాహుల్ గాంధీ వరకు ప్రజల పక్షాన నిలబడి, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన నాయకులని స్వయంగా కేసీఆర్ ఒప్పుకుని రాష్ట్ర ఏర్పాటు తర్వాత కుటుంబంతో సహా సోనియా కాళ్ళు మొక్కింది నిజం కాదాని అన్నారు. కాంగ్రెస్ 50యేండ్లలో ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు మొట్టమొదటగా తెచ్చిందని అన్నారు.ఉచిత 24 గంటల కరెంటుపై నాటి ముఖ్యమంత్రి వైఎస్సార్ మొదటి సంతకం చేసి, రైతు రుణ మాఫీతో రూ.60 లక్షల కోట్ల రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీయని అన్నారు.2014, 18ఎన్నికలకు మునుపు రైతాంగానికి ఉచిత ఎరువులు, పురుగుల మందులు అందిస్తామని నేటికి సబ్సిడీపై కూడా అందించడంలేదని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలకు కేసీఆర్ సమర్ధించారని, లక్ష రూపాయల రుణ మాఫీ ప్రకటనతో 2019నుంచి నేటికీ అసలుకు వడ్డీ పెరిగి, లక్ష రూపాయలు వడ్డీకే సరిపోలేని పరిస్థితని, ఎన్నికల స్టంటని ఎద్దేవా చేశారు. ఓటుకు నోటు దొంగని పలుకుతున్న కేటీఆర్, రేవంత్ రెడ్డిపై కుట్రపూరితంగా, కేసు నమోదు అయిందని, కోర్టులో తీర్పు రాకముందే నిరూపణ లేకుండా, నేరస్థుడుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, ఉద్యోగాల పేరిటనాడు మెదక్ చుట్టూతా వారిని ఢిల్లీ పట్టుకెళ్ళి, దుబాయ్ అని మోసం చేసిందని తండ్రి కేసీఆరనిగత కేసులు తీస్తే తెలుస్తుందని ఎద్దేవా చేశారు. మునుగోడు, హుజూరాబాద్ ఉపఎన్నికల్లోకవర్లలో పెట్టి డబ్బులు పంచిన నిన్నేమనాలో చెప్పాలని కేటీఆర్‌ను ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలకు మోసపూరిత వాగ్దానాలతో, దళితులకిచ్చిన మూడెకరాల భూమి పక్క నబెట్టి, దళిత బంధుతో దళిత కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిన ఘనుడు కేసీఆర్ అన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో ఎస్సీ సామాజిక వర్గంలో ఒక్కరూ కూడా లేరని, ఉప ముఖ్యమంత్రి రాజయ్య, కడియంలును చేసినాల్గు రోజుల్లోనే పక్కనెట్టారని అన్నారు. డీసీసీ అధ్యక్షుడిగా కొమ్మూరి ప్రతాప్ ఎన్నిక పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, కత్తులకట్టయ్య సంపత్ రెడ్డి దేవీ తిరుపతిరెడ్డి బొందయ్య, గోనెల ఎల్లయ్య, కడారి చిన్న నాగేష్, సోషల్ మీడియా ఇన్చార్జి నాగబండి సంతోష్, నీల రాకేష్, రాజయ్య పాల్గొన్నారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ నూతన పెన్షన్ విధానాన్ని ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని సిపిఎస్ సంఘం జిల్లా బాధ్యులు నీలం రమేష్, మండల అధ్యక్షులు వాసం ప్రభాకర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పలు పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి రాష్ట్రంలో అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు సామాజిక, ఆర్థిక భద్రతను కోల్పోయి రిటైర్మెంట్ అనంతరం దుర్భరమైన టువంటి జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగుల ఐక్య పోరాటం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్‌ను మంజూరు చేసిందని, ప్రస్తుతం రిటైర్మెంట్ పెన్షన్ కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రభుత్వాన్ని మెప్పించి పాత పెన్షన్ పునరుద్ధరించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. ఈ నెల 12 వ తేదిన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే భారీ బహిరంగసభకు అన్ని శాఖల ఉద్యోగ ,ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సువర్ణపాక కృష్ణ, కోశాధికారి లక్ష్మణ్, రాజేంద్ర,పెనక లక్ష్మయ్య, బుర్క సుజాత, బిజ్జ అశోక్, సూర్యనారాయణ, రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

గణన అత్యంత ప్రాముఖ్యత మైనది : కలెక్టర్ శశాంక్

నవతెలంగాణ-మహబూబాబాద్

వ్యవసాయ గణన అనేది అత్యంత ప్రాముఖ్యత అయినది అని కలెక్టర్ కె శశాంక అన్నారు. గురువారంజిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన 11వ వ్యవసాయ గణన శిక్షణను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ వ్యవసాయ గణన అనేది అత్యంత ప్రాముఖ్యత కలిగినదని ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి వాళ్ళ పరిధిలో నిర్దేశించిన సమయం పూర్తి చేయవలసినదిగా మరియు ఈ వ్యవసాయ గణన పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఎలాంటి అలసత్వం లేకుండా ప్రతీ కమతంను సర్వే చేయాలని, ఈ గణన వ్యవసాయ స్థూల ఉత్పత్తిని నిర్ధారించుటకు ఉపయోగపడుతుందని ప్రతీ వ్యవసాయ విస్తరణాధికారిని వారి క్లస్టర్ పరిదిలో గణన చేయుటకు నిర్ణయించడం జరిగినదని, అదే విదంగా సూపర్ వైజర్‌గా, ఎంపీఎస్‌వోలను, మండల వ్యవసాయ అధికారులను చార్జ్ ఆఫీసర్‌గా, నియమించడం జరిగినదని సంబంధిత అధికారులు గణన ప్రక్రియ సమర్ధవంతంగా పారదర్శకంగా జరిగేలా మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భి.చత్రు నాయక్, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి సుబ్బారావు,లక్ష్మీనారాయణ, శోభన్ బాబు, రాజనరేందర్, టెక్నికల్ ఏవో సారయ్య, వ్యసాయ అధికారులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల దరఖాస్తులను ఆహ్వానిస్తున్న తరుణంలో ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి దరఖాస్తు దారుడుకి ఇండ్లు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ మాళోత్ వెంకట్ లాల్ డిమాండ్ చేశారు.అర్హులైన వారందరికి గృహ లక్ష్మీ పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గురువారం ఎంపిడివో రవీందర్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ఎలక్షన్ ముందు పేదవాళ్ల సమస్యలు గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు.గతంలో అతి కొద్ది మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని రేషన్ కార్డులు లేకుండ ఇండ్ల ధరఖాస్తులు ఎలా చేసుకుంటారని అన్నారు. అభివృద్ధి పథకాల పేరుతో సంక్షేమ పథకాలు పెట్టి ప్రజాధనాన్ని దోచుకోవటం తప్ప ప్రజలకు చేసే మేలు ఏమీ లేదని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వమే స్థలాన్ని కేటాయించి వారికి పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని లేని, యెడల నేరుగా లబ్ధిదారుల ఖాతాలో ఐదు లక్షల రూపాయలు జమ చేసి లబ్దిదారులే ఇంటిని నిర్మించుకునేందుకు చేయూత అందించాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని నష్టపరిచే మద్యం టెండర్లకు 15 రోజుల గడువు ఇచ్చి నిరుపేదలు తలదాచుకునే ఇంటికి మాత్రం మూడు రోజుల గడువు ఇవ్వడం సమజంశం కాదని హితవు పలికారు.వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.కృష్ణ గౌడ్, పి. రామారావు,షంషాద్ బేగం, బి.సుందర్, జన్నయ్య హరి, రాములు, జగదీష్, నాని తదితరులు ఉన్నారు.

న్యూడెమోక్రసి పార్టీ అధ్వర్యంలో వినతి...

గృహలక్ష్మి పథకానికి సంబంధించి అనేక మంది కుల, ఆదాయం, నివాస ధృవీకరణ పత్రాలు,బ్యాంక్ ఎకౌంటు,ముఖ్యంగా రేషన్ కార్డు లేక అనేక మంది దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దరఖాస్తు గడువు పెంచాలని న్యూడెమోక్రసి పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గహలక్ష్మి పథకం క్రింద ఇండ్ల దరఖాస్తు గడువు పొడిగించాలని ఎన్‌డి అధ్వర్యంలో గురువారం ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్‌లకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, వీరన్న, శ్రీను,మంగిలాల్, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

పొనుగోడు పాఠశాల విద్యార్థుల ధర్నా

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పొనుగోడు పాఠశాల హైస్కూల్లో విద్యార్థులు గూడూరు మండల కేంద్రంలో ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం ధర్నా నిర్వహించారు గూడూరులో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. పోనుగోడు పాఠశాలలో గత కొంతకాలంగా జరుగుతున్న ఉపాధ్యాయుల నియామకం పట్ల నిర్లక్ష్యంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గూడూరు మండల కేంద్రానికి వచ్చి ధర్నా చేయడం జరిగింది. దీంతో నేషనల్ హైవే 365 రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రాణా ప్రతాప్ విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మండల విద్యాధికారి శ్రీదేవి ధర్నా వద్దకు చేరుకొని విద్యార్థులకు మాట్లాడారు 11 మంది ఉపాధ్యాయులను కలెక్టర్ కేటాయించారని వారు విధుల్లో చేరుతారని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ధర్నాను విరమించుకున్నారు.

గృహలక్ష్మి పథకం గడువు పెంచాలి

సిపిఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-నరసింహులపేట

గహలక్ష్మి పథకం అప్లికేషన్ తేదీల గడువును ఈ నెల చివరి వరకు పెంచాలి. ఇంటి నిర్మాణానికి మూడు లక్షల బదులుగా 10 లక్షలు ఇవ్వాలని నరసింహుల పేట మండల కేంద్రంలో గురువారం సిపిఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల చివరకు గడువు పెంచి 10 లక్షలు గృహ నిర్మాణానికి ఇవ్వాలన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం షాపులను గడువు కంటే ముందు వేలం వేసిన శ్రద్ధ గృహ నిర్మాణం పై ప్రభుత్వానికి ఉండాలన్నారు. వ్యవసాయ సీజన్లో కార్యక్రమాన్ని హడావిడిగా ప్రకటించి, జిరాక్స్ సెంటర్ల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయం చుట్టూ లైన్లు కట్టి ప్రజలను ముఖ్యంగా స్త్రీలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. ఎలాంటి వివక్ష, పక్షపాతం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇల్లు కేటాయిస్తూ గహ నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నా యకులు శ్రీనివాస్, కొరె పుల్లయ్య, వెంకన్న, రామ నరసయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చరణ్ గౌడ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలానికి చెందిన కల్వల గ్రామానికి పెరమండ్ల చరణ్ గౌడ్ నియమకానికి సహకరించిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్ కి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఇంచార్జ్ అక్షయ్ లాకర్, మార్క అభినవ్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ జాతీయ కోఆర్డినేటర్, మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డికి మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్, కాంగ్రెస్ సోదరులకు ఎన్ఎస్‌యూఐ మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

అర్హులకు గృహలక్ష్మి పథకాన్ని మంజూరు చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గృహలక్ష్మి పథకంలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మంజూరు చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని డిప్యూటీ తాసిల్దార్ సాంబశివుడుకు అందజేశారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఐదు లక్షలతో డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ అటకెక్కిందని విమర్శించారు. గతంలో ఇండ్ల మంజూరు కోసం అనేకమంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఇప్పుడు వాటి జాడే లేదన్నారు. సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆశపడ్డ నిరుపేద ప్రజలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని అన్నారు. తాజాగా గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించుకొనుటకు మూడు విడతలుగా మూడు లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఇల్లు నిర్మాణానికి అవసరమైన ఇసుక, ఇటుక, ఇనుము విపరీతంగా రేట్లు పెరిగాయని ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షలతో ఇల్లు నిర్మించడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ కు 5 లక్షల రూపాయలు కేటాయించి ప్రస్తుతం మూడు లక్షలు కేటాయించడం సబబు కాదన్నారు. నిజంగా ప్రభుత్వానికి నిరుపేదలకు ఇల్లు కట్టించాలనే తపన ఉందా? అని అన్నారు. సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మాణానికి ఆరు లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇల్లు నిర్మాణానికి అవసరమైన వస్తువులను ప్రభుత్వమే పంపిణీ చేయాలన్నారు.ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ అధికారుల సమక్షంలో గ్రామ కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇండ్లు అరకొర ఇవ్వకుండా అర్హులైన వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డే బోయిన లక్ష్మీనరసయ్య, దాసరి లింగస్వామి, పిన్నోజు బాలా చారి,శ్రీను, నగేష్, యాకయ్య, గణేష్ పాల్గొన్నారు.

అన్నదాతలకు లేగ దూడలు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలో అన్నదాతలకు లేగ దూడలు మహలక్ష్మి గోశాల ద్వారా పంపిణీ చేశారు. 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ తెలంగాణలో వరంగల్, మహబూబాబాద్ జిల్లా అనేక చోట్ల రైతులకు లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ సర్పంచులకు ప్రజలకు రైతులకు కార్యక్రమం ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ గోమయంతో తయారు చేసిన రాఖీలు వాడడం వలన వాటిలో ఉన్న సీడ్స్ గింజల అనేక పండ్ల మొక్కలు జామ వాతావరణం కాలుష్యాన్ని కాపాడే ఇతర గింజలతో ఆర్గానిక్ లో తయారు చేయడం జరిగింది. ప్రజలందరూ సోదరీమణులందరూ ఈ రాఖీలు వాడి పర్యావరణం రక్షించే విధానంలో భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య, వార్డు మెంబర్, గ్రామ ప్రజలు, రైతులు, గోశాల నిర్వాహకులు, తిరుపతి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం కింద 5 లక్షల ఇవ్వాలి

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 59 ప్రకారం అర్హులైన వారికి స్థలాలు కేటాయించాలని, స్వంత స్థలం ఉండి ఇండ్లు లేని వారికి రాష్ట్ర ప్రభుత్వం గహలక్ష్మి పథకం కింద ఇస్తామన్న 3 లక్షల రూపాయలు ఏమాత్రం సరిపోవు కావున స్వంత స్థలం ఉన్న అర్హులైన వారిని గుర్తించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల వారిగా 3000 ఇండ్లు ఇస్తే సరిపోవని, నియోజకవర్గం వారిగా సుమారు 40,000 ఇండ్లను మంజూరు చేయాలని, దఫాల వారీగా ఇవ్వడానికి 10 సంవత్సరాలైనా సమయం సరిపోదు కావున ప్రభుత్వం స్పందించి ఎవరి జాగలో వాళ్ళు కట్టుకునే విధంగా గైడెన్స్ ఇచ్చి అర్హులైన పేద ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాలాల్ రైతు సేన బయ్యారం మండల అధ్యక్షులు గుగులోతు నరేష్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు లక్ష్మా, చిరంజీవి, అజ్మీర వీరన్న, భూక్య నాగ, భీమా, చిలకమ్మా, కాంతి, కవిత, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?

కేసులు ఎత్తివేయాలి : సిపిఎం డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఇటీవల నేరడ గ్రామం పర్యటన సందర్భంగా అభివృద్ధి గురించి ప్రశ్నించినందుకు అక్రమ కేసులు బనాయించడానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మల్లిడి కోటయ్యలు ఖండించారు. బుధవారం నల్లపు సుధాకర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల శాసనసభ్యులు పర్యటన చేస్తున్న సందర్భంగా నేరడ గ్రామంలో జరిగిన అభివద్ధి గురించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని, అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లను అమ్ముకున్నారని ప్రశ్నించినందుకు వారికి సరైన సమాధానం చెప్పకుండా వారిపై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. గ్రామ సమస్యల సందర్భంగా ప్రశ్నించిన సిపిఎం నాయకులు జంగం ఉప్పలయ్య, నీరుడి సామెల్, గ్రామ వార్డు సభ్యులు మట్టిపల్లి ఉపేందర్ మరి కొంతమంది నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని ఖండించాలని కోరారు. గత ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రెడ్యా నాయక్ అభివృద్ధి గురించి నియోజకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం నాయకులు తెలిపారు. విద్య ,వైద్యం, మౌలిక సౌకర్యాలు కల్పించడంలో వెనుకబడిన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఇలాంటి చర్యలకు పాల్పడితే రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు తెలిపారు.

తెలంగాణ గురుకులాలు దేశానికే తలమానికం

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో ప్రారంభించిన గురుకులాలు దేశానికే తలమానికమని గతంలో 91 గురుకులాలు ఉంటే స్వరాష్ట్రలో 97 గురుకులం ఏర్పాటు చేసుకున్నాము అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు, కలెక్టర్ శశాంకతో కలిసి మానుకోటలో గిరిజన సంక్షేమ గురుకుల అని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 188 గిరిజన గురుకులాల్లో. విద్యార్థులు అన్ని సౌకర్యాలతో విద్యాబోధన అందించడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో ఈఎంఆర్ఎస్, బిసి వెల్ఫేర్, సోషల్ వేల్ఫేర్‌లు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేను స్వయంగా కోరితే వెంటనే 12 కోట్లతో బాలికలకు ప్రత్యేక గురుకుల పాఠశాల మంజూరు ఇచ్చారు అన్నారు. త్వరలోనే భవనాన్ని కూడా ప్రారంభించుకోబోతున్నాం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వృత్తివిద్య కోర్సులను ముఖ్యమంత్రి కేసీఆర్ అందుబాటులోకి తీసుకొచ్చారు అన్నారు. రాష్ట్రంలో ఫోటోగ్రఫీ, లా కోర్సు, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంతో పోలిస్తే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది అన్నారు. త్వరలో ఇక్కడ కూడా వత్తివిద్య కోర్సులు ప్రవేశపెడతాం అన్నారు. చదువుకొని పరిస్థితులను చదువు అందించే అవకాశం లభించడం నా అదష్టంగా భావిస్తున్నాను అన్నారు. రాష్ట్రంలో 64 పాఠశాలలు మంజూరు ఇవ్వడం కంటే మహబూబాబాద్‌కు గురుకుల పాఠశాలను తీసుకురావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు సాయంతో చకచకా నాట్లు

నవతెలంగాణ-నరసింహులపేట

వానకాలం ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో రైతులు యాసంగి సాగులో నిమగ్నమయ్యారు. ఈ ఏడాది సమృద్ధిగా కురిసిన వర్షాలతో పుష్కలంగా నీరు ఉండటంతో పొలం పనుల్లో బిజీ అయ్యారు. సర్కారు సైతం పెట్టుబడి సాయం కింద రైతు బంధు డబ్బులు ఖాతాల్లో జమ చేస్తుండటంతో ఉత్సాహంగా పొలం పనులు చేస్తున్నారు. అధిక శాతం మంది రైతులు వరినాట్లు వేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాలలో తండాలలో లక్షల ఎకరాల్లో సాగు పూర్తయ్యింది. వరితోపాటు జొన్న, పత్తి కూడా వేస్తున్నారు. పల్లెల్లో ఎటు చూసినా పచ్చని పొలాలు దర్శనమిస్తున్నాయి. గతవారం రోజుల క్రితం తుఫాన్ వర్షం రావడంతో రైతులు పొలాలలో బిజీగా ఉన్నారు మండలంలో అన్ని గ్రామాలలో రైతులు కూలీలు బిజీ బిజీగా పని చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్ తల్లి ఐలపాక ఎల్లమ్మ మరణించగా గురువారం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి ప్రభాకర్, మండల నాయకులు రాజశేఖర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్న రాజేష్, రాంచంద్రం పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీలతో ఆనందం

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు - ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-చిన్నగూడూరు

మరిపెడ మండలంలోని ఎల్లారిగూడెం, జరుపులతండను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుకు కృషి చేసినందుకుగాను గ్రామస్తులు గురువారం ఉగ్గంపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ నివాసంలోను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె, తండాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నారని అన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వంను అధికారంలోకి తీసుకొచ్చే విధంగా మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, నాయకులు అచ్యుతరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటీఎఫ్ మండల అధ్యక్షులు రెహమాన్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు విజయ రాజ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 12వ తేదీన జిల్లా కేంద్రాల్లో, నవంబర్ 1 న హైదరాబాదులోని ధర్నా చౌక్ లో జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సత్యం, సతీష్ సురేష్, రేణుకాదేవి, శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, రఘుపతి ,పుష్పలీల, సోనీ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం అభివృద్ధికి కోటి 20 లక్షల రూపాయలు మంజూరు

ఎమ్మెల్యే రెడ్యా నాయక్

నవతెలంగాణ-నరసింహులపేట

నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంనకు వివిధ అభివృద్ధి పనులకుగాను ఒక కోటి 20 లక్షలు సాంక్షన్ అయినట్టు డోర్నకల్ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సింహులపేట గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, దేవస్థానంచైర్మన్, బొల్లం రమేష్ బాబు. స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాల్సాని దామోదర్ రెడ్డి, ఉపసర్పంచ్ కర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ బత్తిని జగదీశ్వర్, మండల మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన కమిటీ తరఫున.డోర్నకల్ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివద్ధి పనులు కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత ఒక ఎమ్మెల్యే రెడ్యా నాయక్ దక్కిందఅన్నారు. ఇలాంటి నాయకుడు మనకు దొరకడం చాలా అదృష్టం. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ తరపున డోర్నకల్ నియోజక వర్గంలో జెండా ఎగరడవేయడం ఖాయం అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.